అతి చిన్న వయసులోనే హైకోర్టు న్యాయవాదిగా శ్రీ చక్రపాణి

అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తూ, క్లిష్టమైన కేసులను సైతం అలవోకగా ఛేదిస్తున్న యువ న్యాయవాదికి అభినందనలు.!

చిన్న వయసులోనే న్యాయ పోరాటంలో సంచలనం..

పెద్ద కేసులను ఛేదిస్తున్న యువ హైకోర్టు న్యాయవాది.!



ఖమ్మం మెట్రో ఈవెనింగ్ నవంబర్ 18 పట్టుదల, అంకితభావం, న్యాయశాస్త్రంపై అపారమైన పట్టు ఉంటే వయసుతో సంబంధం లేకుండా అత్యున్నత విజయాలను సాధించవచ్చని నిరూపిస్తున్నారు యువ హైకోర్టు న్యాయవాది పుల్లబోట్ల వివిఎల్ఎస్ శ్రీ చక్రపాణి అతి చిన్న వయసులోనే న్యాయవాద వృత్తిని ఎంచుకున్న ఆయన, నేడు ఉన్నత న్యాయస్థానంలో హైకోర్టు ఎన్నో క్లిష్టమైన, కీలకమైన కేసులను సమర్థవంతంగా వాదిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు..

న్యాయవాద వృత్తిలో అద్భుత ప్రతిభ సాధారణంగా న్యాయవాద వృత్తిలో అనుభవం గడించడానికి చాలా ఏళ్లు పడుతుంది.. కానీ పుల్లబోట్ల వివిఎల్ఎస్ శ్రీ చక్రపాణి తన పదునైన వాదనలతో, చట్టాలపై ఉన్న లోతైన అవగాహనతో అతి తక్కువ కాలంలోనే సీనియర్ న్యాయవాదుల సరసన నిలిచారు.. సివిల్, క్రిమినల్, రాజ్యాంగబద్ధమైన కీలక కేసులలో బాధితులకు న్యాయం చేకూర్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు..

కక్షిదారులకు భరోసా.. యువతకు ఆదర్శం

న్యాయస్థానంలో ఆయన వినిపించే బలమైన వాదనలు ఎందరో కక్షిదారులకు (క్లయింట్స్) కొండంత భరోసానిస్తున్నాయి.. సామాన్యులకు సత్వర న్యాయం అందాలనే లక్ష్యంతో ఆయన చేస్తున్న కృషి పట్ల తోటి న్యాయవాదులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. చిన్న వయసులోనే ఇంతటి గొప్ప స్థాయికి చేరుకున్న పుల్లబోట్ల వివిఎల్ఎస్ శ్రీ చక్రపాణి నేటి యువతకు ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారు.. భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు..

ఆయన ఇటీవల విజయం సాధించిన కేసు..

-25 వేల వివాదంలో కీలకమైన న్యాయపరమైన ఉపశమనం..

అడ్వకేట్ వివిఎల్ఎస్ శ్రీచక్రపాణి న్యాయవాద ప్రతిభను ప్రస్తావించాల్సి వచ్చినప్పుడు, తెలంగాణ హైకోర్టులో దాఖలైన డబల్యు.పి. నెం.35403 అఫ్ 2026 ప్రత్యేకంగా ప్రస్తావించదగిన కేసుగా నిలుస్తుంది.. సైబర్ నేరానికి సంబంధించిన దర్యాప్తులో భాగంగా ఒక విద్యార్థికి చెందిన బ్యాంక్ అఫ్ మహారాష్ట్ర ఖాతా నిలిపివేయబడింది.. ఆ ఖాతాలోకి అనుమానాస్పద లావాదేవీ ద్వారా రూ.25,000 జమ అయినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.. అయితే, వివాదాస్పద మొత్తం రూ.25,000 మాత్రమే అయినప్పటికీ, మొత్తం బ్యాంకు ఖాతాను స్తంభింపజేయడంతో విద్యార్థి తన ఇతర చట్టబద్ధమైన ఆర్థిక లావాదేవీలను నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది.. ఈ నేపథ్యంలో పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన అడ్వకేట్ పుల్లబోట్ల వివిఎల్ఎస్ శ్రీచక్రపాణి, వివాదాస్పద మొత్తాన్ని మాత్రమే నిలుపుదల చేసి, మిగిలిన ఖాతా కార్యకలాపాలను కొనసాగించేందుకు అనుమతించాలనే కీలకమైన న్యాయపరమైన అంశాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు.. ఈ వాదనలకు మద్దతుగా మద్రాస్, కేరళ, తెలంగాణ హైకోర్టులలో వెలువడిన ఐదు న్యాయపూర్వ తీర్పులను ఆధారాలుగా సమర్పించారు.. బ్యాంకు ఖాతాను పూర్తిగా స్తంభింపజేయడం కంటే, దర్యాప్తు ప్రయోజనాలను కాపాడుతూ వివాదాస్పద మొత్తానికే పరిమితి విధించడం సముచితమనే వాదనను సమర్థంగా వినిపించారు.. ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చిన ఆదేశం పిటిషనర్‌కు గణనీయమైన ఉపశమనాన్ని కల్పించింది.. రూ.25,000 మొత్తంపై లియన్ కొనసాగిస్తూ, మిగిలిన లావాదేవీల కోసం బ్యాంకు ఖాతాను తిరిగి వినియోగించుకునేందుకు అనుమతించాలని సంబంధిత బ్యాంకును హైకోర్టు ఆదేశించింది.. ఈ తీర్పు దర్యాప్తు ప్రయోజనాల పరిరక్షణతో పాటు వ్యక్తుల చట్టబద్ధమైన ఆర్థిక హక్కులను కూడా సమతుల్యం చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేసింది.. ఈ కేసులో శ్రీచక్రపాణి వినిపించిన వాదనల ప్రాధాన్యత ఇదే..

సుప్రీంకోర్టు స్థాయి న్యాయపరమైన అనుభవం..

శ్రీచక్రపాణి న్యాయవాద ప్రయాణంలో సుప్రీంకోర్టు అనుభవం కూడా ఒక ముఖ్యమైన అంశం.. భారత ప్రధాన న్యాయమూర్తి గా పనిచేసిన జస్టిస్ ఎన్.వి.రమణ కార్యాలయంలో ఇంటర్న్‌గా పనిచేసిన సమయంలో అడ్మిషన్ విషయాలపై సంక్షిప్త నోట్లు సిద్ధం చేయడం, బెయిల్ అంశాలు, ట్రాన్స్‌ఫర్ పిటిషన్లు, మధ్యవర్తిత్వ చట్టానికి సంబంధించిన నిబంధనలపై పరిశోధన చేయడం వంటి బాధ్యతలను నిర్వహించారు.. అలాగే, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ వద్ద కూడా ఇంటర్న్‌షిప్ ద్వారా న్యాయస్థాన కార్యకలాపాలపై విలువైన అనుభవాన్ని పొందారు.. అనంతరం అడ్వకేట్ ఎం.కె.జలీల్ వద్ద న్యాయవాద వృత్తికి సంబంధించిన అనుభవాన్ని పెంపొందించుకుని, గురుగ్రామ్‌లోని ఏస్ డిఏ లా ఆఫీసుస్ సంస్థలో డిస్ప్యూట్ రేసొల్యూషన్ విభాగంలో అసోసియేట్‌గా పనిచేశారు.. ఈ అనుభవాలు వివాద పరిష్కారం, కేసుల పరిశీలన, న్యాయపరమైన వ్యూహరచన వంటి అంశాల్లో ఆయనకు ప్రాయోగిక అవగాహనను అందించాయి.

సంస్కృతి సంప్రదాయాల పరిమళంతో బంజారా మహోత్సవం

- బంజారా బంధాల ఆత్మీయ కలయిక.

. ఐక్యతకు వన సమారాధన వేదిక

ఈ నెల 22న రఘునాథపాలెంలో అంగరంగ వైభవంగా వనవహోత్సవ వేడుకలు

ఉమ్మడి ఖమ్మం జిల్లా బంజారా కుటుంబాలన్నింటికీ ఆత్మీయ ఆహ్వానం

వనసమారాధన మహోత్సవ కమిటీ కన్వీనర్ పోరిక లచ్చిరాం నాయక్



ఖమ్మం మెట్రో ఈవినింగ్ నవంబర్ 18 : కుల బంధాల ఆత్మీయతను చాటుతూ.. తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని భావితరాలకు అందిస్తూ.. బంజారా జాతి ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా ఈ నెల 22న ఆదివారం బంజారాల వన సమారాధన మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ కన్వీనర్ పోరిక లచ్చిరాం నాయక్ తెలిపారు. పార్టీలు, వర్గాలు, సంఘాలకు అతీతంగా బంజారా కుటుంబాలన్నీ ఒకే కుటుంబంలా కలిసిమెలిసి ఆనందంగా గడిపేలా ఈ మహోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.రఘునాథపాలెంలోని నాగమ్మ గుడి ఎదురుగా ఉన్న ఆర్జీబీ మామిడి తోటలో ఆదివారం ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి బంజారా కుటుంబాల సభ్యులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, కార్మికులు, కర్షకులు, కళాకారులు, వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు కుటుంబ సమేతంగా తరలివచ్చి మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆహ్వానించారు.బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. బంజారా జాతి ఐక్యత, అభివృద్ధి, సంక్షేమంతో పాటు విశిష్టమైన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయాలనే గొప్ప సంకల్పంతో ఈ వన సమారాధనకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. నేటి బిజీ జీవితాల్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులు కలిసి మనసారా మాట్లాడుకునే అవకాశాలు తగ్గుతున్న నేపథ్యంలో.. జాతి మొత్తాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చి అనుబంధాలను మరింత బలోపేతం చేయడమే ఈ వేడుక ప్రధాన ఉద్దేశమని వివరించారు.నీతి, నిజాయితీ, కష్టపడి జీవించే తత్వానికి ప్రతీకగా నిలిచే బంజారా జాతి గొప్పతనాన్ని చాటేలా సంప్రదాయ కళలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. బంజారా నృత్యాలు, నెమలి నాట్యం, బిందెలతో చేసే సంప్రదాయ నృత్యాలు, కళాకారుల డప్పు వాయిద్యాలు, ఆటపాటలు, ఆనందోత్సాహాల నడుమ రోజంతా ఉత్సవ వాతావరణం నెలకొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

పిల్లలు తమ జాతి మూలాలను, పెద్దలు తమ సంస్కృతి వైభవాన్ని మరోసారి గుర్తుచేసుకునేలా.. యువత సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకునేలా ఈ మహోత్సవం నిలవనుంది. కుటుంబాల మధ్య ఆప్యాయతలు పెంపొందిస్తూ, ఆత్మీయ పలకరింపులు, అనుబంధాల కలయికతో ప్రతి ఒక్కరికీ మధుర జ్ఞాపకాలను అందించాలనే లక్ష్యంతో కమిటీ సభ్యులు రాత్రింబవళ్లు శ్రమిస్తూ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ వేడుకను ఒక సంఘానికి లేదా ఒక వర్గానికి పరిమితం చేయకుండా యావత్ బంజారా జాతి కుటుంబ సమ్మేళనంగా నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ తమ సొంత ఇంటి పండుగగా భావించి తరలిరావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. బంజారా జాతి ఐక్యతను చాటుతూ, రాబోయే తరాలకు సంస్కృతి సంప్రదాయాల వారసత్వాన్ని అందించే ఈ మహోత్సవాన్ని అందరి భాగస్వామ్యంతో చిరస్మరణీయంగా నిలపాలని పిలుపునిచ్చారు.

ఈ విలేకరుల సమావేశంలో కో-కన్వీనర్లు భూక్యా మంగ్య నాయక్, మాలోత్ రామారావు నాయక్, కోశాధికారులు డాక్టర్ మంగీలాల్ జాదవ్, గంగావత్ రమేష్ నాయక్, కార్యదర్శులు భూక్యా శోభన్ నాయక్, భూక్యా చంద్రు నాయక్, వి. తిరుపతి నాయక్, గౌరవ సలహాదారులు మూడ్ బాల్ సింగ్ నాయక్, ధరంసోత్ చక్రవర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతు వరి గడ్డి దగ్ధం, సమయానికి అగ్నిమాపక వాహనం రాలేదని రైతు ఆవేదన.

మెట్రో ఈవినింగ్ నేలకొండపల్లి నవంబర్ 18..ఖమ్మం జిల్లాలో విద్యుత్ ప్రమాదం ఓ రైతుకు తీరని నష్టాన్ని మిగిల్చింది. పొలం నుంచి ట్రాక్టర్ ద్వారా వరి గడ్డిని తరలిస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ తీగలు తగలడంతో గడ్డికి మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ట్రాక్టర్ ట్రక్కుతో పాటు సుమారు రూ.10 వేల విలువైన వరి గడ్డి అగ్నికి ఆహుతైంది. అయితే ప్రమాదం జరిగిన వెంటనే 100 డయల్ చేసి సమాచారం అందించినప్పటికీ అగ్నిమాపక వాహనం సమయానికి చేరుకోలేదని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఖమ్మం జిల్లాలో రైతుకు భారీ నష్టం
విద్యుత్ తీగలు తగిలి వరి గడ్డికి మంటలు

పూర్తిగా దగ్ధమైన వరి గడ్డి
ట్రాక్టర్ ట్రక్కు సైతం అగ్నికి ఆహుతి
రూ.10 వేల విలువైన గడ్డి దగ్ధం.



100 డయల్ చేసినా సమయానికి రాని అగ్నిమాపక వాహనం?

సకాలంలో స్పందించలేదంటూ రైతు ఆవేదన.నేలకొండపల్లి

మండలం మంద్రాజుపల్లి లో ఓ రైతు ఆవేదన
ఖమ్మం జిల్లాలో విద్యుత్ ప్రమాదం ఓ రైతుకు భారీ నష్టాన్ని మిగిల్చింది. పొలం నుంచి ట్రాక్టర్ ట్రక్కు ద్వారా వరి గడ్డిని తరలిస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ తీగలు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ట్రాక్టర్ ట్రక్కుతో పాటు సుమారు రూ.10 వేల విలువైన వరి గడ్డి పూర్తిగా దగ్ధమైంది. నేలకొండపల్లి మండలం మంద్రాజుపల్లి గ్రామానికి కి చెందిన రైతు గుండు కృష్ణయ్యకు ఈ ఘటనలో తీవ్ర నష్టం వాటిల్లింది. అయితే ప్రమాదం జరిగిన వెంటనే 100 డయల్ చేసి సమాచారం అందించినప్పటికీ అగ్నిమాపక వాహనం సంఘటనా స్థలానికి చేరుకోలేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి ఉంటే నష్టం తగ్గేదని బాధితుడు వాపోతున్నారు...

బాబన్న జీవితం మనకు ఆదర్శం...

పల్లె సుద్దులతో ప్రజల్ని చైతన్యం చేసిన గొంతు మూగబోయింది

సిపిఎం సీనియర్ నేత పి. రాజారావు



కొత్తగూడెం ఆర్ సి (మెట్రో న్యూస్):బాబన్న జీవితం మనకు ఆదర్శం కావాలని, ఎర్రజెండా స్థాపన కోసం జరిగే ప్రజా పోరాటాలు, వర్గ పోరాటాలు, సామాజిక ఉద్యమాలకు మరింత పదును పెట్టి ముందుకు తీసుకుపోవడమే(భూక్య బాబు) బాబన్నకు మనమిచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం సీనియర్ నేత పి. రాజారావు, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు, ప్రజానాట్యమండలి కళాకారులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తండ్రి (భూక్యా బాబు) బాబన్న (73) అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆసుపత్రిలో బుధవారం ఉదయం మృతి చెందారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని హనుమాన్ బస్తీలో గల భూక్య బాబన్న ఇంట్లో ఆయన భౌతికకాయాన్ని ఉంచారు. సిపిఎం జిల్లా కమిటీ, ఇతర నాయకులు, సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజానాట్యమండలి కళాకారులు, ఇతర పార్టీ నాయకులు భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో పలువురు వక్తలు మాట్లాడారు. కొత్తగూడెం సిపిఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ.....

ఎర్రజెండా స్థాపన కోసం జరిగే ప్రజా పోరాటాలు, వర్గ పోరాటాలు, సామాజిక ఉద్యమాలకు మరింత పదును పెట్టి ముందుకు తీసుకుపోవడమే మనము బాబన్నకు వచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. సింగరేణి కార్మికుడిగా విధులు నిర్వహిస్తూనే కార్మికులకు ఎదురయ్యే సమస్యల కోసం పోరాటాలు నిర్వహించడంలో భూక్యాబాబు ముందు బాగాన ఉన్నారని తెలిపారు. అదే విధంగా సామాజిక చైతన్యం కోసం ప్రజానాట్యమండలి కళాకారులుగా అనేక కళారూపాల ప్రదర్శించి ప్రజల్లో చైతన్యాన్ని నింపారని తెలిపారు. బాబన్న మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

బాబన్న మృతి ప్రజా ఉద్యమాలకు,ప్రజా కళాకారులకు తీరని లోటని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు.సింగరేణి ఉద్యోగం చేసుకుంటూ ఉద్యోగం కంటే ఉద్యమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన బాబన్న స్ఫూర్తితోనే అనాడు విద్యార్థి ఉద్యమంలో పనిచేసి నేటి కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా ఎదిగామని తెలిపారు.

బాబన్న ఆశయాన్ని కొనసాగిస్తాం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాభిర్ పాషా

బాబన్న ఆశయాన్ని కొనసాగిస్తూ వామపక్షాలు ముందుకు సాగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా తెలిపారు. తుదిశ్వాస వరకు ఎర్రజెండా బాటలో ప్రయాణం చేసి తన కుటుంబాన్ని కూడా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి అంకితం చేసిన బాబును నేటి తరానికి స్ఫూర్తియని కొనియాడారు.

సిపిఎం జాతీయ, రాష్ట్ర నాయకులు మరియు ప్రముఖుల సంతాపం

బాబన్న మరణ వార్త తెలుసుకొని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, ఎం సాయిబాబు,వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్,బండారు రవికుమార్ ప్రజాకవి జయరాజు,కొండపల్లి పావన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతు సంఘం నాయకులు అన్నవరపు సత్యనారాయణ,బొంతు రాంబాబు,వంశీ,మాదినేని రమేష్,కున్సోత్ ధర్మ , కొక్కెరపాటి పుల్లయ్య తదితరులు సంతాపం ప్రకటించారు.డాక్టర్ నాగరాజు,బి ఎస్ రావు ఇతర రాజకీయ పార్టీల నాయకులు నివాళులు అర్పించారు.ఈ సంతాప సభలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మందా నరసింహారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి, ప్రజా నాట్య మండలి నాయకులు కె దేవేంద్ర, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, టిజెఎస్ నాయకులు మల్లెల రామనాథం,సిపిఐ ఎంఎల్ నాయకులు సురేందర్, బిఆర్ఎస్ నాయకులు తొగరు రాజశేఖర్ టిఆర్ఎస్ నాయకులు డి వీరన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎం జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఏ నబి దొడ్డా రవి పీర్ల రమేష్ యాస నరేష్ పద్మ సీనియర్ నాయకులు ఎం ఎస్ ప్రకాష్ రాజారావు సత్య నారాయణ నాయకులు కే సదానందం, లక్ష్మీ నారాయణ,ఎస్ లక్ష్మి నందిపాటి రమేష్ జునుమాల నగేష్ బాబన్న కుటుంబ సభ్యులు, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్



మెట్రో న్యూస్ ,ఏన్కూర్, నవంబర్ 18: ఏన్కూరు మండల పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూలపోచారం పాఠశాలను ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఫిరంగి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, స్టోర్ రూమ్ ను,విద్యార్థులకు అందించే నిత్యావసర సరుకుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు.సరుకుల నాణ్యత,నిల్వ వివరాలు, ఎక్స్పైరీ తేదీలను తనిఖీ చేయడంతో పాటు పాఠశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు.ఆశ్రమ పాఠశాలలో మెనూ అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ భద్రాచలం వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉద్దీపకము -3, వారధి ప్రత్యేక తరగతులను స్వయంగా పరిశీలించారు.తరగతి గదిలో విద్యార్థుల సమక్షంలో కూర్చొని ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై వారి అభ్యాసన స్థాయిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో వారధి ప్రత్యేక తరగతులు ఎంతో కీలకమైనవని, ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు,డిప్యూటీ వార్డెన్ డివిఎస్. నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు కే.శ్యామల,బి.రవి,ఎం. చందర్రావు,పాయం. శ్రీనివాస్,బి.వసంత దేవి,బి.సింగ్య, బి.సక్రామ్,బి.రవి,బోడ సక్రాం,డి.వెంకటరమణ, ఉషశ్రీ,మరియు నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

సదర్ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



మెట్రో న్యూస్ చిట్యాల (నవంబర్ 18) చిట్యాల పట్టణంలోని కనకదుర్గ ఆలయ ఆవరణలో ఈ నెల 19వ తేదీన నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మేకల యాదన్న యాదవ్ నాయకత్వంలో నిర్వహించే సదర్ (దున్న రాజుల) కార్యక్రమ కరపత్రికను ఆవిష్కరించిన యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల యాదన్న యాదవ్.ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మీ సైదులు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటశీ వెంకటేశం యాదవ్, బెల్లి సత్తయ్య యాదవ్, సాగర్ల యాదయ్య యాదవ్, సాగర్ల బిక్షం యాదవ్, చీమల వీరేశం యాదవ్, బట్టు ఐలేష్ యాదవ్ సాగర్ల నరేష్ యాదవ్, బైకానీనాగరాజు యాదవ్, రాస మల్ల జానయ్య, తాటికొండ సత్యనారాయణ యాదవ్,మరియు యాదవ సోదరులందరూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యాదవ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించే సదర్ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాలతో ,భక్తి శ్రద్ధలతో జరుపుకోని తమ ఐక్యత భావాన్ని చాటుకోవాన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు



మెట్రో న్యూస్ చిట్యాల (నవంబర్ 18)చిట్యాల పట్టణంలోని లొయెలా స్కూల్ ఆవరణలో బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర స్పీడ్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు ఉత్సాహంగా జరిగాయి.ఉమ్మడి పది జిల్లాల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్టేట్ చైర్మన్ డాక్టర్ సుబీర్ ఖాన్ మాట్లాడుతూ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయిలో రాణించాలని ,ఉత్తమ ప్రతిభ కనపరచిన క్రీడాకారుల శిక్షణకు పూర్తిగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మంద వేణుగోపాల్ రెడ్డి,వివిధ జిల్లాల క్రీడాకారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలతో బాధపడే వారు "టెలిమానస్" టోల్ ఫ్రీ నెంబర్ 14416 ను సంప్రదించాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్గొండ బ్యూరో, మెట్రో న్యూస్ ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలతో బాధపడే వారు నిపుణుల సలహాను పొందేందుకు "టెలిమానస్" టోల్ ఫ్రీ నెంబర్ 14416 ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.

టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబర్14416 పై విస్తృత ప్రచారం కల్పించాలని, ఇటీవల కాలంలో అనేకమంది ఆందోళన, ఒత్తిడి, నిరాశ స్పృహలకు గురవడం ద్వారా మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, వీరికి నిపుణుల సలహాల ద్వారా ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం ప్రత్యేకించి టెలి మానస్ ను ఏర్పాటు చేసిందని, ఎవరైనా ఈ టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి ఉచితంగా నిపుణుల ను సంప్రదించవచ్చని ,ఈ నెంబర్ 24 గంటలు పని చేస్తుందని ఆయన తెలిపారు.ఈ విషయంపై డాక్టర్లు, వైద్యాధికారులు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు. జిజిహెచ్ , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో టెలి మానస్ బ్యానర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అన్ని ఆసుపత్రులలో ఏఎన్ సీ స్క్రీనింగ్ పరీక్షలు పెంచాలని, అంబులెన్స్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని, సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానంగా ఉంటూ ప్రజలకు వైద్య సేవలందించాలని, ప్రత్యేకించి మారుమూల ప్రాంతాలైన పొగిళ్ల ,కంబాలపల్లి వంటి మారుమూల గిరిజన ప్రాంతాలలో ప్రజలు వైద్య సేవలకు ఇబ్బందులు పడకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. టి-హబ్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని, శాంపుళ్ల సేకరణలో ఎక్కడ నిర్లక్ష్యం ఉండకూడదని, ఓపి ఎక్కువగా ఉన్న ఆసుపత్రులలో ఈ- ఆరోగ్యాన్ని అమలు చేయాలని చెప్పారు.

ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేసే డాక్టర్లు పని వేళల్లో ఎట్టి పరిస్థితులలో ప్రైవేటు క్లినిక్ లు లేదా కన్సల్టెన్సీ నిర్వహించకూడదని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులను తమ క్లినిక్ లకు ఆస్పత్రులకు రావాలని ప్రేరేపించకూడదని, ఒకవేళ అలా ప్రైవేట్ క్లినిక్ లు లేదా ప్రైవేట్ కన్సల్టెన్సీల లో పనిచేస్తున్నట్లు తన దృష్టికి వస్తే సంబంధిత ప్రైవేట్ ఆస్పత్రి పై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు, ప్రైవేట్ ఆస్పత్రులలో సాధారణ ప్రసవాలే అయ్యేలా చూడాలని, ఎట్టి పరిస్థితులలో సిజేరియన్ కాన్పులు చేయకూడదని ,ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, సి- సెక్షన్స్ పై ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని, సాధారణ కాన్పులు జరిగే విధంగా తల్లిదండ్రులను, ప్రజలను చైతన్యం చేయాలని, గర్భిణీ స్త్రీ కుటుంబాన్ని, తల్లిదండ్రులను సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలు, సిజేరియన్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని, డాక్టర్లు ,ఏఎన్ఎంలు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు.

డాక్టర్లు సేవాభావంతో పనిచేయాలని, ఎల్ నినో దృష్ట్యా రాబోయే కాలంలో ఇంకా మరిన్ని కేసులు వచ్చే అవకాశం ఉందని, ప్రత్యేకించి నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు, సీజనల్ వ్యాధులు, నీటి కాలుష్యం తదితర కారణాలవల్ల రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ,వీటన్నిటిని దృష్టిలో ఉంచుకోని రక్షిత మంచినీరు, కలుషిత నీరు, ఆహారం తీసుకోకుండా చూడడం ,పారిశుధ్యం పై గ్రామాలలో జరిగే వివిధ సమావేశాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలు చేసే అన్ని కార్యక్రమాలలో జిల్లా సస్థాయిలో 5 వ స్థానం లోపే ఉండేలా చూడాలని చెప్పారు.

స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్, డి సి హెచ్ ఎస్ భాను ప్రకాష్ ,జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ జయలత, పీహెచ్ సి ల డాక్టర్లు ,ఏఎన్ఎంలు, తదితరులు ఉన్నారు.

చేయుత ఫించన్లు లబ్దిదారులకు అందజేత... సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్...



మెట్రో న్యూస్ (నవంబర్ 18) మునగాల:పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపడుతున్న పథకాల ఫలాలను ప్రజల వద్దకు చేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో వద్ద నూతన చేయూత పింఛన్ మంజూరు పత్రాలను సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల కంటే మన గ్రామానికి 96 చేయూత పింఛన్లు రావడం ఎంతో సంతోషకరమైన అన్నారు. గ్రామంలోరాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే మా లక్ష్యం అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపిడిఓ నరేష్, ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు, ఇంచార్జీ కార్యదర్శి ఉపేందర్,కొకిల,వల్లోల్ వంసత కుమార్,సుధీర్, నాగరాజు, లబ్దిదారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి లయన్స్ క్లబ్ రూ.10 వేల ఆర్థిక సాయం



మెట్రోన్యూస్,(నవంబర్18)నేరేడుచర్ల: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన సేవాభావమని లయన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు.నేరేడుచర్ల పట్టణంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న బుస నాగరాజుకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.క్లబ్ అధ్యక్షుడు లయన్ ఎస్.కె.యూసుఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు,చల్లా ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....క్లబ్ సభ్యులందరూ తమ వంతు సహకారంతో విరాళాలు సేకరించి అందించిన ఈ ఆర్థిక సాయం నాగరాజు వైద్య ఖర్చులకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని,భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు,మూలగుండ్ల వెంకటరెడ్డి,ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్ గుండ్రెడ్డి సైదిరెడ్డి,జీఎంటీ లయన్ విశ్వనాథం,వెంకన్నగౌడ్,కొనతం ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో బీసీ గురుకుల విద్యార్థి ప్రతిభ



నాగార్జునసాగర్: నవంబర్ 18 మెట్రో న్యూస్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి గణేష్ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు.కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గణేష్ వికారాబాద్ జిల్లా యవనపల్లిలో ఈ నెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన 36వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా కబడ్డీ పోటీల్లో పాల్గొని తృతీయ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని, గణేష్ సాధించిన విజయం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా విద్యార్థి గణేష్‌ను ప్రిన్సిపాల్ రవికుమార్, పీడీలు జ్యోతి, అరుణ, పీఈటీ అభినందించారు.

బడుగుల అభ్యర్థిని ఆశీర్వదించండి

టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.నలమాస శ్రీకాంత్ గౌడ్ పట్టభద్రులు ప్రశ్నించే గళాన్ని గెలిపించండి రాష్ట్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి సయ్యద్ ఇస్మాయిల్



మెట్రో న్యూస్, (నవంబర్ 18)సూర్యాపేట ప్రతినిధి:
ప్రస్తుతం రాష్ట్రంలో నిర్వీర్యమవుతున్న రాజకీయాలకు కొత్త ఊపిరి నింపడానికి ఉద్యమం నేపథ్యం కలిగిన బడుగు, బలహీన వర్గాల అభ్యర్థిని అయిన తనను రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.నలమాస శ్రీకాంత్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఎన్నికల నేపథ్యంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఉద్యమాలకు పురిటిగడ్డగా నిలిచిన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎందరో మహానుభావులు స్ఫూర్తితో తానూ ఈ ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టినట్లు చెప్పారు.నీళ్లు నిధులు నియామకాల పేరుతో తీసుకొచ్చిన తెలంగాణ ఉద్యమకారుల ఆశయాలను కొల్లగొట్టి కొందరు తెలంగాణను తమ చేతుల్లోకి తీసుకున్నారని ఆరోపించారు. ఉద్యమకారుల పేరు చెప్పుకొని అధికారులకు వచ్చిన టిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఉద్యమకారుల ఆశలపై నీళ్ళు చల్లిందని వాపోయారు. అందుకు వారు నేడు అడ్రస్ లేకుండా పోయారన్నారు ప్రస్తుతం రాష్ట్రంలో అధికారులు ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా అదే తీరును అనుసరిస్తూ ఉద్యమకారులను విస్మరించడమే కాక నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేక చేతులెత్తేసిందని ఆరోపించారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు పట్టబడుల కోట్లు దండుకోవడానికి ధరల వారసత్వంగా కొంతమంది మరల బరిలోకి దిగబోతున్నారని ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని నాడు వ్యాపార సామ్రాజ్యాలు సృష్టించుకుని రాజ్యమేలుతున్నారని అన్నారు అటువంటివారిని మరల అవకాశమిస్తే మరో మారు మనం మోసపోయినట్లేనని చెప్పారు అందుకోసం బహుజనవాదిని ఉద్యమ నేపథ్యం కలిగిన నాయకుని మలిదశ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసి ఉస్మానియా యూనివర్సిటీలో నాయకత్వం కలిగిన నన్ను ప్రజలు ఆదరించి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులంతా మొదటి పాదాలైతే ఓటు వేసి గెలిపిస్తారని విజ్ఞప్తి చేశారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీఎన్నికల ఇన్చార్జి సయ్యద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ దళిత,పీడిత, బహుజనుల అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు చేసిన బి.యన్.రెడ్డి, మల్లు స్వరాజ్యం దేవులపల్లి వెంకటేశ్వరరావు, ఉప్పల మల్సూరు లాంటి ఎందరో మహానుభావులకు పుట్టినిల్లుగా నిలిచిన సూర్యాపేట జిల్లా త్యాగాలకు మారుపేరుగా నిలిచిందన్నారు. అటువంటి త్యాగాల నేపథ్యాన్ని తన ఒంట పట్టించుకున్న తెలంగాణ రక్షణ సేన అవి నేత్రి కల్వకుంట్ల కవిత సారథ్యంలో సామాజిక తెలంగాణ లక్ష్యంగా ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న నల మాస శ్రీకాంత్ గౌడ్ సూర్యాపేట జిల్లా ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన కవిత ఏ కారణం చేత బిఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వెళ్లిందో ప్రజలకు తెలుసు అన్నారు. సర్వేజనా తెలంగాణ ఏర్పాటు దేయంగా తెలంగాణ రక్షణ స్థాపించబడిందని తెలంగాణలో మార్పు రావాలని సంకల్పంతో ఉద్యమం నేపథ్యం కలిగిన శ్రీకాంత్ గౌడ్ ని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో సాగించిన తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చరిత్ర కలి ఉందన్నారు. అదే ఉద్యమం స్ఫూర్తిని నింపుకొని నేడు పట్టబద్దులు చేతులలోకి వచ్చారని తెలిపారు. చట్టసభల్లో తమ గొంతుకను వినిపించాలంటే పోరాటం చేసిన ఉద్యమ నేపథ్యం కలిగి ఉన్న నేతలకు అవకాశం ఇవ్వాలి కానీ ధనాన్ని అడ్డుపెట్టుకొని అక్రమార్గంలో నడిచి వ్యక్తులకు అవకాశం ఇవ్వద్దని పట్టబదులను కోరారు. కేంద్రంలో అధికారులను బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని రాష్ట్రంలో అధికారుల ఉన్న కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులను ఉద్యోగులను పట్టించుకున్న పాపన పోలేదన్నారు. అనంతరం ప్రచార కార్యక్రమం సంబంధిత పార్టీ కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుందూరు దేవేందర్ రెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మామిళ్ళపల్లి ఉమారాణి, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు సూరారపు కృష్ణవేణి, నాయకులు కే ఎల్ ఎన్ రావు, సైదిరెడ్డి, మాధవి, వైయస్సార్, సతీష్, కృష్ణ, కారింగుల శ్రీనివాస్ గౌడ్, ఉప్పలచారి,శ్యాం నాయక్ సంజీవ్ మహేష్, మనోజ్, కృష్ణ నాయక్, జానీ, వజ్జే సాయి తదితరులు పాల్గొన్నారు .

మునుగోడుకు నిధులివ్వకపోతే మరో కురుక్షేత్రమే..

కొడంగల్ మధిర హుజూర్‌నగర్ మాత్రమే తెలంగాణ కాదు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



మునుగోడు మెట్రోన్యూస్: మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించకపోతే మరో కురుక్షేత్రం తప్పదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో నిర్వహించిన నూతన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,ఇతర అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ రాష్ట్రగీతంజయ జయహే తెలంగాణ ఆలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం నియోజకవర్గ పరిధిలోని మొత్తం 3,630 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.అభివృద్ధి,నిధులపై కీలక వ్యాఖ్యలు:సభను ఉద్దేశించి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూసొంత ప్రభుత్వ తీరుపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు.మునుగోడులో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు,నిధులు రాకపోవడంతో ఆరు నెలలకే పనులు నిలిపివేసి వెళ్లిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కొడంగల్‌కు రూ.10 వేల కోట్లు కాదు,రూ.20 వేల కోట్లు తీసుకెళ్లండి,మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.కానీ కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యేగా నా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అడుగుతుంటే పండబెట్టి తొక్కుతా అని అనడం భావ్యం కాదు.ముఖ్యమంత్రి తండ్రి స్థానంలో ఉండి నియోజకవర్గాల పట్ల వివక్ష చూపకూడదు. మునుగోడు ప్రజలు ఆత్మగౌరవం ఉన్న దమ్మున్న నాయకుడిని గెలిపించారు తప్ప, అడుక్కుతినే నాయకుడిని కాదని తెలిపారు. పెన్షన్లు అందుకున్న వారిలో ఒంటరి మహిళలు,వితంతువులు, దివ్యాంగులు,గీత కార్మికులు, చేనేత కార్మికులు ఉన్నారు.

"కాంగ్రెస్ 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం

నాగార్జునసాగర్ డ్యామ్ డెడ్ స్టోరేజీ నీటిని ఆంధ్రప్రదేశ్ కు తరలించే ప్రయత్నాలను అడ్డుకోవాలి. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



మిర్యాలగూడ, మెట్రో న్యూస్.కాంగ్రెస్ 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందని టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు విమర్శించారు. బుధవారం రెడ్డి కాలనీలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ డ్యామ్ డెడ్ స్టోరేజీ నీటిని ఆంధ్రప్రదేశ్ కు తరలించే ప్రయత్నాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. బారసా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ హామీల ప్రతులను చించి చెత్తబుట్టలో వేసి నిరసన వ్యక్తం చేశారు.అదేవిధంగా నాగార్జునసాగర్ డ్యామ్ లో ఉన్న డెడ్ స్టోరేజీ నీటిని ఆంధ్రప్రదేశ్ కు తరలించే ప్రయత్నాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతుల సాగునీటి అవసరాలను, రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి నీటిని తరలించే ప్రయత్నాలు చేయడం సరికాదని అన్నారు. ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్ర నీటి హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజల హక్కులు, రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం టీ ఆర్ ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాతంత్రంలో ఎండగడతామని భాస్కర్ రావు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, ఎండి. యూసుఫ్, దుర్గంపూడి నారాయణ రెడ్డి, దనావత్ చిట్టిబాబు నాయక్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి. శాలియాస్ ఖాన్, మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, పల్లె శ్రీనివాస్ గౌడ్, ఎండి. మాజీద్,దైద సత్యం, పెండ్యాల వంశీ, గుడిసె దుర్గా ప్రసాద్, సందీప్ అంజన్ రాజు, మర్రి అంజిబాబు, యర్రమల్ల దినేష్, ఎర్ర శ్రీను, చాకా శ్రీనివాస్ రెడ్డి, గంగుల చిట్టి యాదవ్, సంద్యాల శ్రీరామ్ రెడ్డి, ప్రసాద్, పులి జగదీష్, పేరాల కృష్ణారెడ్డి, పూనాటి లక్ష్మీనారాయణ, ఎం.డి. షోయబ్, వేటి రామకృష్ణ, సిరిసిన గంట్ల ఈశ్వర్ చారి, కట్టా మల్లేష్ గౌడ్,జేరిపోతుల రాములు గౌడ్, దుబ్బు నాయక్, ప్రకాష్ నాయక్, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, మాలావత్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మెట్రో
నాగర్‌కర్నూల్ గద్వాల వనపర్తి నారాయణపేట
ఉమ్మడి మహబూబ్‌నగర్
4
హైదరాబాద్ గురువారం నవంబర్ 19 2026

గీత కార్మికులకు ప్రజాపాలనలో భరోసా..

ముగ్గురికి ఆసరా పింఛన్లు మంజూరు.
చెన్నపురావుపల్లిలో లబ్ధిదారులకు
పింఛన్ల మంజూరు పత్రాల అందజేత.



నాగర్‌కర్నూల్ బ్యూరో:------(మెట్రో న్యూస్:నవంబర్ 18)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఆసరా పింఛన్లను మంజూరు చేసింది. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని చెన్నపురావుపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు గీత కార్మికులు లోకేశ్వర్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్,శేఖర్ గౌడ్‌లకు పింఛన్లు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెంది వెంకటమ్మ వెంకటస్వామి,ఉపసర్పంచ్ టీ.నాగరాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలకొండ రాంబాబు లబ్ధిదారులను అభినందించారు గీత కార్మికుల సంక్షేమానికి చేయూత గ్రామీణ ప్రాంతాల్లో తాటి చెట్లపై ఆధారపడి జీవనం సాగించే గీత కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు వయస్సు మీద పడటం,శారీరక శ్రమ చేయలేని పరిస్థితులు ఎదురుకావడంతో వారి కుటుంబాల జీవనోపాధికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అర్హులైన గీత కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం పింఛన్ల రూపంలో ఆర్థిక చేయూత అందిస్తోంది ప్రభుత్వ సంక్షేమ విధానాల్లో భాగంగా అర్హులైన గీత కార్మికులకు పింఛన్లు అందించడం ద్వారా వారి నిత్యావసర ఖర్చులకు కొంత ఆర్థిక భరోసా లభిస్తుంది.ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉపాధి అవకాశాలు తగ్గిన కార్మికులకు ఈ పింఛన్లు ఎంతగానో ఉపయోగపడనున్నాయి.గీత వృత్తిపై ఆధారపడిన కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడంలో ఇటువంటి సంక్షేమ పథకాలు కీలకంగా నిలుస్తున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు ఈది రాజు,కుమ్మరి ఆంజనేయులు,గడుసు చిన్నవెంకటస్వామి,పుట్ట ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం ప్రజాపాలనకు కృతజ్ఞతలు తెలిపారు.

కిష్టం పల్లి లో సర్పంచ్ చేతుల మీదుగా చేయూత పెన్షన్లు పంపిణీ



మెట్రో న్యూస్ (జడ్చర్లటౌన్), నవంబర్ 18జడ్చర్ల మండలం కిష్టం పల్లి గ్రామంలో 11 మందికి చేయూత పెన్షన్లు మంజూరయ్యాయి. మంజూరు పత్రాలను సర్పంచ్ పోలే సుజాత రాములు లబ్ధిదారులకు అందజేశారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డు వార్డ్ మెంబర్స్ బోయ గణేష్, పవన్, పంచాయతీ కార్యదర్శి సత్యమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. పెన్షన్ పొందిన వారు: అల్లె మనోజ్, ఈడిగ నర్సింహులు. పోలే శయన్, కాసె సరోజ, కావాలి బాల్ చెన్నమ్మ . బోయ వరలక్ష్మి. మంగలి జయమ్మ. మంగలి సుమిత్ర. పోలే ఎల్లమ్మ. పోలే అలివేల . ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత రాములు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. అర్హత ఉన్నా ఇంకా ఎవరైనా పెన్షన్ రాకుంటే పంచాయతీని సంప్రదించాలని సూచించారు. పెన్షన్ పొందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

ఐదు లక్షల బీమా పాలసీ పై కౌన్సిలర్లకు అవగాహన సదస్సు



ఆత్మకూరు మండలం మెట్రో న్యూస్ ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఈ నెల 19న ప్రారంభమయ్యే ఇందిరమ్మ జీవిత బీమా పాలసీపై మున్సిపల్ కమిషనర్ ఏ నరేష్ కుమార్ వాడు కౌన్సిలర్లకు అవగాహన కల్పించారు 5 లక్షల బీమా ఇన్సూరెన్స్ కు ఒక్క రేషన్ కార్డులు ఒక్కరికి అవకాశం కల్పించాలని సూచించారు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ఈ బీమా ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జి నాగమణి రాజేష్, వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు వరల్డ్ కపుల్స్ లార్ కోఆప్షన్ సభ్యులు వాడికి సంబంధించిన అధికారులు మెప్మా సిబ్బంది వారితో పాటు తదితరులు పాల్గొన్నారు

చదువుతోపాటు హస్తకళల్లోనూ ప్రావీణ్యం సాధించాలి.

విద్యార్థులు స్వయం ఉపాధి రంగాలపై
ఆసక్తి పెంచుకోవాలి.
జిల్లా గ్రంథాలయ అధికారిణి
ఆర్.పరమేశ్వరి.



నాగర్‌కర్నూల్ బ్యూరో:--------(మెట్రో న్యూస్:నవంబర్ 18) విద్యార్థులు చదువుతోపాటు తమకు ఆసక్తి ఉన్న హస్తకళల్లో నైపుణ్యం సాధించి భవిష్యత్తులో స్వయం ఉపాధి ద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా గ్రంథాలయ అధికారిణి ఆర్. పరమేశ్వరి సూచించారు.59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థినీ,విద్యార్థులకు చిత్రలేఖనం (హస్తకళ) పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యార్థులు విద్యతోపాటు వివిధ స్వయం ఉపాధి రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.ప్రకృతిలో లభించే మట్టి,రాళ్లు,చెట్లు వంటి సహజ వనరులతో అనేక రకాల కళారూపాలను రూపొందించవచ్చని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిరుద్యోగ సమస్య పెరుగుతున్న నేపథ్యంలో స్వయం ఉపాధి రంగాలకు ప్రాధాన్యత పెరుగుతోందన్నారు.యువత తమలోని సృజనాత్మకతను వెలికితీసి స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.విద్యార్థులు పాఠశాల సమయంతోపాటు ఖాళీ సమయంలో గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కల్పన,శ్రీనివాస్,జిల్లా గ్రంథాలయ సిబ్బంది కర్నె వెంకటేష్,తాజుద్దీన్,కమర్, శ్రీకాంత్,వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ ఎస్టీ మోర్చా నూతన మండల అధ్యక్షుడిగా కిషన్ నాయక్

14 మందితో మండల కమిటీ ఏర్పాటు

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: కిషన్ నాయక్



మెట్రో న్యూస్ నవంబర్ 18లింగాల: బీజేపీ ఎస్టీ మోర్చా లింగాల మండల నూతన అధ్యక్షుడిగా దేవసౌత్ కిషన్ నాయక్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లింగాల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గువ్వని నవీన్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎం. రవీందర్ చౌహాన్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడితోపాటు ఉపాధ్యక్షులుగా ఆంగోత్ విజయకుమార్, జరుపుల జ్ఞానేశ్వర్, తులసి రామ్ నాయక్, మహేష్‌లను ఎంపిక చేశారు. జనరల్ సెక్రటరీగా శివానంద్, శివరాం నాయక్‌ను, సెక్రటరీలుగా రాజేష్, ఆంగోత్ తులసి రామ్, రాజులను నియమించారు. వీరితోపాటు మొత్తం 14 మందితో కూడిన మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గువ్వని నవీన్, ఎం. రవీందర్ చౌహాన్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని అన్నారు. నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యత, సమన్వయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన దేవసౌత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని, మండలంలోని గిరిజన గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎస్టీ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు కమిటీ సభ్యుల సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ గిరిజన మోర్చా జిల్లా కన్వీనర్ శంకర్ నాయక్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పీట్ల హేమంత్ కుమార్, శివ పానుగంటి, సూరాపూర్ బూత్ అధ్యక్షుడు, నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

మెట్రో న్యూస్:- (ఉప్పునుంతల,నవంబర్ 18)అక్రమ ఇసుక రవాణాపై అధికారులు చర్యలు చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున మామిళ్లపల్లి గ్రామ శివారులోని పోచమ్మ దేవాలయం వద్ద ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్‌ను డిప్యూటీ ఎంఆర్ఓ రమేష్ పట్టుకొనిఉప్పునుంతల పోలీసులకు అప్పగించారు.అప్పగించిన ట్రాక్టర్ (నంబర్ TS 31 H 7249) అనంతరం పోలీసులు విచారణ చేపట్టగా దాసర్లపల్లి గ్రామ శివారులోని దుందుభి వాగు నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు.ట్రాక్టర్ డ్రైవర్ మేడమోని శివ,యజమాని పదర వెంకటేష్ వివరాలను సేకరించి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు ఎస్ఐ పి. మహేష్ తెలిపారు.

వెన్నచేడ్ గ్రామంలో నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ



మెట్రో న్యూస్ గండీడ్: వెన్నచేడ్ గ్రామంలో నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పెన్షన్ మంజూరు ప్రొసీడింగ్స్‌ను గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య, గండేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకా అర్హత ఉండి పెన్షన్ పొందని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా పెన్షన్ అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ విలేజ్ సెక్రటరీ చెన్నకేశవులు, పీఏసీఎస్ డైరెక్టర్ పుష్పలత గోపాల్, పులిందర్ రెడ్డి, పెద్దాపురం చెన్నయ్య, ఆశన్న గౌడ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంపై జూమ్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



మెట్రో న్యూస్ అచ్చంపేట (నవంబర్ 18):ఓటు బచావో-దేశ్ బచావో ఉద్యమంలో భాగంగా బుధవారం నిర్వహించిన సమన్వయ జూమ్ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఏఐసీసీవర్ రవీంద్రదాస్ పార్లమెంట్ ఇంచార్జి రాచమల్ల సిద్దేశ్వర ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఓట్ల పరిరక్షణ బూత్ స్థాయిలో ఓటు రక్షక్ ల నియామకం, గ్రామస్థాయిలో చౌపాలల నిర్వహణ, నవంబర్ 26న సంవిధాన్ రక్ష, మార్చ్, చేపట్టడం వంటి అంశాలపై చర్చించారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



మిడ్జిల్, నవంబర్ 18(మెట్రో న్యూస్) మిడ్జిల్ అభివృద్ధి పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు. మహబూబ్నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో చేపడుతున్న అదనపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించి గుత్తేదారుతో మాట్లాడారు. పనుల్లో వేగం పెంచి విద్యార్థినులకు ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.మిడ్జిల్ మండల తహసీల్దార్ రాఘవేందర్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్, సర్పంచ్ శంకర్, ప్రత్యేక అధికారిని కవిత,బరిగెలవెంకటయ్య, రామ్ గౌడ్, రమేష్ తదితరులు వున్నారు

పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం

ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల -రాజేష్ రెడ్డి



తెలకపల్లి : మెట్రో న్యూస్ జిల్లా కరస్పాండెంట్ నవంబర్ 18 తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు మండల కేంద్రంలోని బిఎస్సార్ కళ్యాణ మండపంలో మండలానికి సంబంధించిన అన్ని గ్రామాల ప్రభుత్వం నుంచి మంజూరైన చేయూత పెన్షన్ల ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బండ పర్వతాలు,మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, తెలకపల్లి సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్, ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి సుమిత్ర, మాజీ ఎంపిటిసిలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు మెంబర్లు,మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్విజ్, వ్యాసరచన పోటీలకు ఎంపికైన సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు



తెలకపల్లి– మెట్రో న్యూస్ జిల్లా కరస్పాండెంట్ నవంబర్ 18 రాష్ట్రస్థాయి క్విజ్ వ్యాసరచన పోటీలకు మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్ విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపల్ ఎం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి క్విజ్, వ్యాసరచన పోటీలలో పాఠశాల విద్యార్థులు పి రితిక వ్యాసరచన పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా, పి పూజ పదవ తరగతి విద్యార్థిని క్విజ్ కాంపిటీషన్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గౌడ్ తో పాటు ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థుల విద్యార్థులు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా దరఖాస్తుల స్వీకరణ

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా.. అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి ఎంపీడీవో కథలప్ప



మెట్రో న్యూస్ బిజినపల్లి 18 నవంబర్ గ్రామపంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలుతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేయనుంది. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నారు.కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోకుండా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఆదుకోవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది.నవంబర్ 19 నుంచి నమోదు ప్రక్రియ ప్రారంభం కానుండగా, నవంబర్ 20 నుంచి 30 వరకు గ్రామాల్లో దరఖాస్తుల సేకరణ చేపట్టనున్నారు. ఇందుకోసం గ్రామపంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదు. కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా అర్హులైన కుటుంబాలకు బీమా రక్షణ కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.కుటుంబంలో ఒకరే సంపాదించే వ్యక్తి ఉంటే వారికి బీమా వర్తించేలా, ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదించే సభ్యులు ఉంటే కుటుంబం ఎంపిక చేసుకునే విధంగా నమోదు ప్రక్రియ చేపట్టనున్నారు. నామినీ వివరాలను కూడా దరఖాస్తులో స్పష్టంగా నమోదు చేయాల్సి

నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య భద్రత కోసమే
ఇందిరమ్మ కుటుంబ బీమా



-అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్




మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య భద్రత కోసమే ఇందిరమ్మ కుటుంబ భీమా ప్రభుత్వం ప్రవేశపెడుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్ అన్నారు. బుధవారం సంగారెడ్డి పురపాలక సంఘం చైర్పర్సన్ కూన వనిత సంతోష్ అధ్యక్షతన కౌన్సిల్, అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అర్హులైన నిరుపేద ప్రజలకు ప్రభుత్వం పథకాలు పారదర్శకంగా అమలు విధానంపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా పూర్తి స్థాయిలో పథకంపై అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేసే ప్రతి కుటుంబానికి ఈ పథకం అమలయ్యే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



మెట్రో న్యూస్ /జిన్నారం గుమ్మడి దల , నవంబర్ 18: గత పదేళ్లుగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని శక్తి, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.బుధవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొత్తగా ఎంపికైన లబ్ధిదారులకు చేయూత పింఛన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఏటా సుమారు రూ.80 వేల కోట్ల మేర వడ్డీలు చెల్లించాల్సి వస్తున్నప్పటికీ, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా సుమారు 4 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 18,591 మందికి కొత్తగా పింఛన్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 3,350 మందిని కొత్త పింఛన్లకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు వైద్యసాయం వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఇప్పటివరకు ఆర్టీసీకి సుమారు రూ.12 వేల కోట్లు చెల్లించినట్లు తెలిపారు. మేనిఫెస్టోలో లేకపోయినా పేదలకు నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించామని తెలిపారు.విద్యార్థులు ఆకలితో పాఠశాలలకు వచ్చే పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కలగనుందని చెప్పారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోనూ ఈ పథకాన్ని ప్రారంభించామని, త్వరలో సంగారెడ్డి జిల్లాలోని మరిన్ని పాఠశాలలకు విస్తరిస్తామని తెలిపారు.పటాన్‌చెరు నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం మరో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. ఈనెల 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించనున్నారని చెప్పారు. ప్రమాదవశాత్తు కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలకు రూ.5 లక్షల వరకు బీమా రక్షణ కల్పించే ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవకపోవడం వల్ల నీటి లభ్యత తగ్గిందని మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది జూన్ వరకు తాగునీరు, సాగునీటి అవసరాల కోసం నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. అవసరానికి మించి విద్యుత్ వినియోగించవద్దని, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి సాగు విస్తీర్ణాన్ని నియంత్రించుకోవాలని రైతులను కోరారు. కరోనా సమయంలో ప్రభుత్వానికి ప్రజలు సహకరించినట్లుగానే ప్రస్తుత పరిస్థితుల్లోనూ అందరూ బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, నీలం మధు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జాయింట్ కలెక్టర్, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోల కేదార్ నాథ్ పాటిల్



మెట్రో న్యూస్ రాయికోడ్:రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోల కేదార్ నాథ్ పాటిల్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో చేయూత పిఛన్ల లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.సామాజిక భద్రతతో పాటు మహిళా సాధికారత,ప్రాంత అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యమని,అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించి పేద కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చేయూత పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని,పేదలకు ఆత్మవిశ్వాసం,భరోసా కల్పించే సామాజిక భద్రత అని పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. వితంతువులు,దివ్యాంగులు,ఒంటరి మహిళలు,గీత కార్మికులు,తదితర అర్హులైన వర్గాలకు ప్రభుత్వం పింఛన్లు అందిస్తోందన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.రాధ తుకారాం,శ్రీ వీరభద్రేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కుల్కర్ణి ప్రభాకర్ రావు,పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ ఎల్లప్ప,పంచాయతీ కార్యదర్శి శివశంకర్,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.నర్సిములు,వరం ఉపాధ్యాక్షుడు బి.తుకారాం,మైనారిటీ నాయకులు మక్సుద్,నాయకులు సంఘమేశ్వర్ పాటిల్,సునీల్,దుర్గేష్,గ్రామస్తులు యాదుల్,సత్యయ్య,సిద్దప్ప,లబ్దిదారులు పాల్గొన్నారు.

సిఓపిడి పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్స్

ముందస్తు గుర్తింపుతో ఊపిరితిత్తుల వ్యాధులకు మెరుగైన చికిత్స

అశోక్ నగర్ లో ప్రపంచ సిఓపిడి దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్య్



(మెట్రో న్యూస్) రామచంద్రపురం, నవంబర్ 18: దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి సిఓపిడి పై ప్రజల్లో అవగాహన కల్పించడం, వ్యాధిని ముందస్తుగా గుర్తించి సరైన చికిత్స అందించడమే లక్ష్యంగా మెడికవర్ హాస్పిటల్స్ రామచంద్రపురం పరిధిలోని అశోక్ నగర్ యూనిట్‌లో ప్రపంచ సిఓపిడి దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిఓపిడి లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలు, ఆధునిక నిర్ధారణ, చికిత్సా విధానాలపై వైద్యులు వివరించారు.కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డా. కె. రవితేజ మాట్లాడుతూ, “ సిఓపిడి వల్ల ఊపిరితిత్తుల్లోని గాలి మార్గాలు క్రమంగా ఇరుకుగా మారి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడతాయి. దీర్ఘకాలిక దగ్గు, కఫం, ఆయాసం, ఛాతీలో బిగుతు, శ్వాస తీసుకునేటప్పుడు గురక వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. వీటిని వయసుతో వచ్చే సాధారణ సమస్యలుగా భావించి చికిత్సలో ఆలస్యం చేయడం ప్రమాదకరం. ఇలాంటి లక్షణాలు కొనసాగితే పల్మనాలజిస్ట్‌ను సంప్రదించి స్పైరోమెట్రీ పరీక్ష చేయించుకోవాలి. ముందస్తు నిర్ధారణతో వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించవచ్చు” అని తెలిపారు.ధూమపానం సిఓపిడి కు ప్రధాన కారణమైనప్పటికీ, వంట పొయ్యిల పొగ, వాహనాలు, పరిశ్రమల కాలుష్యం, దుమ్ము, రసాయనాల ప్రభావం వల్ల కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని ఆయన వివరించారు. ధూమపానానికి దూరంగా ఉండటం, వైద్యుల సూచనల మేరకు ఇన్‌హేలర్లు ఉపయోగించడం, శ్వాస వ్యాయామాలు చేయడం, ఫ్లూ, న్యుమోనియా టీకాలు తీసుకోవడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించుకోవచ్చని సూచించారు.ఆయాసం అకస్మాత్తుగా పెరగడం లేదా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది కలిగితే వెంటనే వైద్య సహాయం పొందాలని తెలిపారు.
ముందస్తు గుర్తింపు, సరైన చికిత్స, క్రమమైన వైద్య పర్యవేక్షణతో సిఓపిడిను నియంత్రించుకోవచ్చని, బాధితులు మెరుగైన జీవన ప్రమాణాలను కొనసాగించవచ్చని వైద్యులు పేర్కొన్నారు.

ఇందిరమ్మ నూతన గృహ నిర్మాణానికి భూమి పూజ



మెట్రో న్యూస్ రాయికోడ్:మండలంలోని బొగులంపల్లి గ్రామంలో బుధవారం నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొబ్బరికాయ కొట్టి పునాది పనులు ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. పేదవారి సొంతింటి కల సాకారం కావడంతో వారి కళ్ళల్లో ఆనందం కనబడుతోందని,ప్రతి అర్హుడికి చేయూత పింఛన్లు,ముమ్ముందు సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.కేదార్ నాథ్ పాటిల్,మాజీ అధ్యక్షుడు బి.నర్సిములు,నాయకులు రఫిక్ మియ్య,విష్ణువర్ధన్ రెడ్డి,సునీల్,శ్రీనివాస్ పాటిల్,శివకుమార్,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత మహిళ అదృశ్యం



(మెట్రో న్యూస్)రామచంద్రాపురం: హైదరాబాద్‌లోని రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 20 ఏళ్ల వివాహిత మహిళ అదృశ్యమైంది. ఆమె ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మహిళ ఆచూకీ తెలిసిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.పోలీసుల వివరాల ప్రకారం.. నిరంజన్ మాలిక్ (22), దేవి జెనా (20) దంపతులకు రెండేళ్ల క్రితం వివాహమైంది. గత ఆరు నెలలుగా వీరు రామచంద్రాపురం పరిధిలోని బీహెచ్ఈఎల్ సమీపంలో ఉన్న మెహఫిల్ రెస్టారెంట్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.ఈ నెల 15వ తేదీ రాత్రి విధులు ముగించుకుని అర్ధరాత్రి 12 గంటల సమయంలో దంపతులు తమ గదికి చేరుకుని నిద్రపోయారు. మరుసటి రోజు తెల్లవారుజామున 5 గంటలకు నిద్రలేచిన భర్తకు భార్య కనిపించలేదు. ఆమె మొబైల్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతోపాటు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఈ నెల 16వ తేదీన నిరంజన్ మాలిక్ రామచంద్రాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.
ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు అదృశ్యమైన యువతి వివరాలను వెల్లడిస్తూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
అదృశ్యమైన యువతి వివరాలు:
పేరు: దేవి జెనా
వయస్సు: 20 సంవత్సరాలు
ఎత్తు: సుమారు 5 అడుగులు
శరీర ఛాయ: గోధుమ వర్ణం
ముఖం: గుండ్రంగా ఉంటుంది
మాట్లాడే భాషలు: హిందీ, ఒడియా
అదృశ్యమైన సమయంలో ధరించిన దుస్తులు: నల్లటి టీషర్ట్, నీలం రంగు జీన్స్ ప్యాంటు.సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్లు:
రామచంద్రాపురం పోలీస్ స్టేషన్: 8712663199
దర్యాప్తు అధికారి: 8712567253
స్టేషన్ హౌస్ ఆఫీసర్: 8712663190
దేవి జెనా ఆచూకీ తెలిసిన వారు లేదా ఆమె ఎక్కడైనా కనిపిస్తే పై నంబర్లకు వెంటనే సమాచారం అందించాలని పోలీసులు కోరారు. యువతి ఆచూకీ గుర్తించేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కలంపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

విధి నిర్వహణలోని విలేకరిపై దాడి హేయమైన చర్య

నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి

నవభూమి విలేకరి నరసింహారెడ్డికి టీడబ్ల్యూజేఎఫ్ నాయకుల పరామర్శ



మెట్రో న్యూస్ /జిన్నారం బొల్లారం డివిజన్ 272: ప్రజల పక్షాన నిలబడి, నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం సాక్షాత్తూ ప్రజాస్వామ్య గొంతు నొక్కడమేనని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జిన్నారం మండలం బొల్లారం జీహెచ్ఎంసీ పరిధిలో మంగళవారం విధి నిర్వహణలో ఉన్న ‘నవభూమి’ విలేకరి నరసింహారెడ్డిపై కొందరు దుండగులు దాడికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు బుధవారం బాధిత జర్నలిస్టు నరసింహారెడ్డిని పరామర్శించి, ఆయనకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు బాధిని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యం, జిల్లా కార్యదర్శి సీలంకోటి సురేందర్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. సమాజానికి, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న జర్నలిస్టులపై భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని వారు పేర్కొన్నారు.
వార్తల సేకరణలో భాగంగా నిత్యం సవాళ్లను ఎదుర్కొనే మీడియా ప్రతినిధులకు తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు పోలీసు యంత్రాంగంపై ఉందని నాయకులు గుర్తుచేశారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులు ఎంతటి వారైనా సరే ఉపేక్షించకుండా, బాధ్యులపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. బాధిత జర్నలిస్టుకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాడుతామని, జర్నలిస్టుల హక్కులు, భద్రత కోసం తమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

అర్హులకు చేయూత.. కొత్త పింఛన్ల పత్రాల పంపిణీ..



మెట్రో న్యూస్ కొండాపూర్,.. కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన కొండాపూర్‌లో 53 మందికి, గొల్లపల్లిలో 40 మందికి, గంగారంలో 23 మందికి పింఛన్ల పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లిలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ సర్పంచ్ సావిత్రి అమరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజు, గొల్లపల్లి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గంగారం సర్పంచ్ సరిత అశోక్, గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గొల్లపల్లి లో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, ఆయా గ్రామాల ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు కార్యదర్శులు ఓం ప్రకాష్, రాజలింగం, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా చేయూత పింఛన్లు

రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి అమలుతో పాటు గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది

హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత మంత్రి పొన్నం ప్రభాకర్



భీమదేవరపల్లి నవంబర్ 18, (మెట్రో న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ చేయూత పింఛన్లు అందిస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్ అన్నారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను బుధవారం లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భీమదేవరపల్లి మండలంలో కొత్తగా 837 చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హత ఉండి గతంలో పింఛన్లు పొందలేకపోయిన ప్రతి ఒక్కరికీ ఎలాంటి రాజకీయ వివక్ష లేకుండా పింఛన్లు అందిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుతో పాటు మహిళా సంక్షేమం, రైతు సంక్షేమం, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.దివ్యాంగులు, వృద్ధులకు ఉచితంగా సహాయక ఉపకరణాలు అందించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సాగునీటి సమస్యల పరిష్కారం, విద్యాసంస్థల ఏర్పాటు, క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.సంక్షేమం, అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్ల వంటివని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచంపల్లి రాజిరెడ్డి మండల అధికారులు జిల్లా అధికారులు భీమదేవరపల్లి మండల సర్పంచులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పిల్లల్లో ఆత్మవిశ్వాసం నింపాలి



రఘునాథపల్లి మెట్రో న్యూస్ నవంబర్ 18:రఘునాథపల్లి మండల కేంద్రంలోని నవభారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్వయంకృషి దివ్యాంగుల పునరావాస కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల సమాఖ్య కార్యదర్శి వి. హైమా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దివ్యాంగుల పిల్లలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. దేశాభివృద్ధికి నెహ్రూ చేసిన సేవలను వివరించారు. పిల్లలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, ముఖ్యంగా దివ్యాంగుల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు.అర్హులైన దివ్యాంగులందరికీ బస్సు పాస్‌లు అందించాలని, స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా లేని దివ్యాంగుల కోసం ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
వైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదు. మానసికంగా దృఢంగా ఉంటే ఎలాంటి కష్టాన్నైనా ఎదుర్కోవచ్చని, ఆత్మవిశ్వాసంతో ప్రతి లక్ష్యాన్ని సాధించవచ్చని ఈ సందర్భంగా సందేశమిచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య కోశాధికారి సీహెచ్. శ్యామల, సీసీలు ఎం. జంపయ్య, వి. యాదగిరి, సీహెచ్. సిద్ధిమల్లయ్య, బి. శ్రీనివాస్, ఎన్. సదానందం, ఎంఎస్ఏ శివారెడ్డి, ఎన్‌హెచ్‌సీ కమిటీ సభ్యురాలు ఎం. లక్ష్మి, దివ్యాంగుల పిల్లలు, వారి తల్లిదండ్రులు, దివ్యాంగుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాలను పొదుపుగా వాడి కరువు బారి నుంచి బయటపడదాం

యాసంగిలో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలు సాగు చేయాలి

వ్యవసాయ అధికారి వీరభద్రం



మెట్రో న్యూస్ రాయపర్తి నవంబర్ 18భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించుకుంటూ కరువు పరిస్థితుల నుంచి బయటపడేందుకు రైతులు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి వీరభద్రం సూచించారు.
రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఖేత్ బచావో అభియాన్'లో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తీగల సాయిలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వీరభద్రం మాట్లాడుతూ యాసంగిలో వరి పంట సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. వరి సాగుకు అధికంగా భూగర్భ జలాలను వినియోగించాల్సి వస్తుందని, దీనివల్ల భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందన్నారు.
ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాల మట్టం పడిపోయిందని తెలిపారు. వరికి బదులుగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, కూరగాయలు పంటి తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేసి రైతులు అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ప్రభుత్వం సూచించిన విధానాలను పాటించి రైతులు నష్టాల పాలుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ తరపున కోరారు.
పశుగ్రాసంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం
వెటర్నరీ వైద్యురాలు సుధారాణి మాట్లాడుతూ పశువులకు అవసరమైన మేత అందుబాటులో ఉండేలా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పశుగ్రాసం కోసం ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు.రైతుల నుంచి వివరాల సేకరణఏఈఓ దీపిక మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతుల వారీగా అవసరమైన విత్తనాలు, బిందు సేద్యం, తుంపర సేద్యం, పంట కప్పు, సౌర కంచె తదితర పరికరాల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.
ఇప్పటివరకు వివరాలు అందించని రైతులు సంబంధిత ఏఈఓలకు పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు, అవసరమైన పరికరాల వివరాలు అందించాలని సూచించారు. నవంబర్ 19, 2026 గురువారం చివరి తేదీ అని తెలిపారు.నీటిని పొదుపుగా వినియోగించాలిగ్రామ సర్పంచ్ తీగల సాయిలు మాట్లాడుతూ అధికారులు సూచించిన విధంగా రైతులు వరికి బదులుగా తక్కువ నీటిని వినియోగించే పంటలను సాగు చేయాలని కోరారు. భూగర్భ జలాల పరిరక్షణ కోసం నీటిని పొదుపుగా వినియోగించాలని, గృహ అవసరాలకు వినియోగించే విద్యుత్‌ను కూడా వృథా చేయకుండా పొదుపుగా ఉపయోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దురిశెట్టి రమేష్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

టి.కె. తండాలో బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



మెట్రో న్యూస్ రాయపర్తి నవంబర్ 18పేదలు, నిస్సహాయులకు అండగా నిలవడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం టి.కె. తండా గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్యా లచ్చ, బానోత్ బాస్య కుటుంబాలను శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరఫున ఒక్కో కుటుంబానికి రూ.2,000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలు, నిస్సహాయ కుటుంబాలకు అండగా నిలవడం ఫౌండేషన్ నిరంతర ధ్యేయమన్నారు.
ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రాము, సంకినేని ఎల్లాస్వామి, పెండోటా శివ, స్థానిక సర్పంచ్ ఇస్లావత్ సంతోష్, పార్టీ ముఖ్య నాయకులు ఇస్లావత్ ప్రవీణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

టెంకాయ కొట్టి వివో భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఆఖరి రాంజీ నాయక్



మెట్రో న్యూస్ రాయపర్తి నవంబర్ 18 పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రూన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బందనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే వివో భవనాన్ని గ్రామ సర్పంచ్ ఆఖరి రాంజీ నాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భవనం వద్ద టెంకాయ కొట్టి, ముగ్గు పోసి సంప్రదాయబద్ధంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులకు అందుబాటులో ఉండేలా వివో భవనం ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన వసతుల కల్పనకు కృషి చేస్తామని సర్పంచ్ ఆఖరి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ నాయకుల నిరసన

బియ్యం అక్రమ నిల్వదారులపై గోదాములపై తక్షణ తనిఖీలు చేపట్టాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆదరి శ్రీనివాస్



భీమదేవరపల్లి నవంబర్ 18, (మెట్రో న్యూస్): భీమదేవరపల్లి మండలంలోని రైస్ మిల్లులు, బియ్యం గోదాముల్లో అక్రమంగా బియ్యం నిల్వ చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వ్యాపారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కామ్రేడ్ ఆదరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.
అక్రమ నిల్వల ద్వారా బియ్యం ధరలను కృత్రిమంగా పెంచుతూ పేద ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వ్యాపారులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఉన్నారు.ఈ సందర్భంగా బుధవారం భీమదేవరపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు నిరసన వ్యక్తం చేసి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని రైస్ మిల్లులు, బియ్యం గోదాములపై రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించాలని ఆదరి శ్రీనివాస్ కోరారు. అక్రమ నిల్వలను గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు పప్పులు, ఉప్పు, నూనె తదితర 12 రకాల నిత్యావసర వస్తువులను పేద ప్రజలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అక్రమ నిల్వలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.
అధికారులు వెంటనే స్పందించి అక్రమ బియ్యం నిల్వలను అరికట్టకపోతే సీపీఐ ఆధ్వర్యంలో గోదాముల వద్ద ప్రజా ఉద్యమాలు చేపట్టి అక్రమాలను వెలుగులోకి తీసుకొస్తామని హెచ్చరించారు. పేద ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంచాల రమాదేవి, మండల కార్యదర్శి ఆదరి రమేష్, గట్ల నర్సింగాపూర్ గ్రామ కార్యదర్శి సంజు కుమార్, సహాయ కార్యదర్శి పవన్ పెళ్లి కిషన్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ గ్రామ కార్యదర్శి దామర సప్న తదితరులు పాల్గొన్నారు.ం

వరుస దొంగతనాల కేసులను ఛేదించిన రఘునాథపల్లి పోలీసులు

ముగ్గురు నిందితుల అరెస్ట్.. రూ.20 లక్షల 50వేలరూ..విలువైన సొత్తు రికవరీ

బంగారం, వెండి ఆభరణాలతో పాటు మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం



రఘునాథపల్లి, నవంబర్ 18 (మెట్రో ఈవెనింగ్): రఘునాథపల్లి మండల పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను రఘునాథపల్లి పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి సుమారు రూ.20.50 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. చాకచక్యంగా దర్యాప్తు చేపట్టి పలు దొంగతనాల కేసులను ఛేదించినట్లు పోలీసులు వెల్లడించారు.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రఘునాథపల్లి మండలం లోని కురుమగూడెం, బాణాజీపేట, శివాజీ నగర్ రఘునాథపల్లి, కంచనపల్లి ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ నిందితులు తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించడంతో పాటు ద్విచక్ర వాహనాలను కూడా అపహరించినట్లు విచారణలో వెల్లడైంది.ఈ ముగ్గురు నిందితుల వివరాలు:
ఇట్టని అమృత్ రెడ్డి (19)
కడుదుల అరవింద్ (22)
గుడెల్లి రంజిత్ (18)
రూ.20.50 లక్షల సొత్తు స్వాధీనం
నిందితుల నుంచి పోలీసులు 113.150 గ్రాముల బంగారం (11.315 తులాలు), 2,309 గ్రాముల వెండి (2.309 కిలోలు), మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.20.50 లక్షలుగా పోలీసులు అంచనా వేశారు.
బంగారం విలువ -- రూ.15 లక్షలు
వెండి విలువ -- రూ.4 లక్షలు
మూడు ద్విచక్ర వాహనాల విలువ -- రూ.1.50 లక్షలు గా గుర్తించారు.వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, వెస్ట్ జోన్ డీసీపీ సూచనలతో రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ మోదుగు భరత్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటల సమయంలోటోల్ గేట్ వద్ద వాహనాలను తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనబడిన నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా వారు దొంగతనాలు పాల్పడినట్టు వెల్లడి కావడంతో వారు చోరీ చేసిన సొత్తును రికవరీ చేశారు.ఈ ఆపరేషన్‌లో (ఎస్‌హెచ్‌ఓ)మోదుగు భరత్ పోలీస్ సిబ్బంది పి. శ్రీనివాస్ (హెడ్ కానిస్టేబుల్), క్రైమ్ కానిస్టేబుల్ ఎం. రాజేశం, టి. సాయి కృష్ణ, ఎం. ఉగేందర్, ఆర్. వీరన్న, ఎం. కిరణ్, బి. అనిల్, బి. కృష్ణ, బి. కరుణాకర్, బి. భాస్కర్ (కానిస్టేబుళ్లు), ఫింగర్ ప్రింట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్, ఐడీ అసిస్టెంట్ సల్మాన్‌లను గౌరవ వరంగల్ పోలీస్ కమిషనర్ (సీపీ) అభినందించారు.

పుణ్యక్షేత్రాలు, శుభకార్యాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



మెట్రో న్యూస్ గోదావరిఖని. భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ గోదావరిఖని డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక పుణ్యక్షేత్ర దర్శన యాత్ర ప్యాకేజీలను అందుబాటులోకి తెచ్చినట్లు డిపో మేనేజర్ కవిత తెలిపారు. బుధవారం గోదావరిఖని పరిసర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు, యాత్రలకు సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. సుందిళ్ల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, స్థానిక రామమందిరం, ఎల్బీ నగర్ పంచముఖ ఆలయం, దుర్గాదేవి ఆలయం, జవహర్ నగర్ హనుమాన్ ఆలయం, తిలక్ నగర్ డౌన్ సత్యనారాయణ స్వామి ఆలయాలతో పాటు ఎన్టీపీసీ గౌతమినగర్‌లోని సాయిబాబా, హనుమాన్, అయ్యప్ప స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులు, భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక యాత్ర ప్యాకేజీల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా సుందిళ్ల ఆలయ వేద పండితులు డిపో మేనేజర్ కవితను చీర, సారెలతో ఘనంగా సత్కరించారు. శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డీఎం వెల్లడించారు. అలాగే పెళ్లిళ్లు, శుభకార్యాలు, విహారయాత్రలకు ఆర్టీసీ బస్సులను అద్దెకు ఇస్తున్నామని, కనీసం 30 మంది బృందంగా ఏర్పడితే వారు కోరుకున్న పుణ్యక్షేత్రాలు లేదా పర్యాటక ప్రాంతాలకు నచ్చిన తరహా బస్సులను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సురక్షిత ప్రయాణానికి ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, ముందస్తు బుకింగ్ కోసం 7013504982, 7382847596 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నజీర్, యాత్రల పర్యవేక్షకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందిస్తాం: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

మెట్రో న్యూస్ గోదావరిఖని. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. బుధవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారులందరికీ నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా సాయంత్రంలోపు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ నగదు జమ అవుతుందని తెలిపారు. రాబోయే మూడేళ్లలో అర్హులందరికీ పెన్షన్లు అందజేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను



చెల్లిస్తూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రేషన్ కార్డుల పంపిణీతో పాటు దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం అందిస్తున్నామని, సహజ మరణం సంభవించినా రూ. 5 లక్షల పరిహారం అందేలా రూ. 3,000 కోట్లతో ప్రత్యేక బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. గోదావరిఖనిలో రూ. 12.50 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం, రూ. 40 కోట్లతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మంజూరుతో పాటు రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ. 1,000 కోట్లతో వివిధ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్

మెట్రో న్యూస్, శ్రీరాంపూర్: శ్రీరాంపూర్మండలంశ్రీరాంపూర్ గ్రామంలోని నూతనంగా నిర్మాణం చేసే అంగన్ వాడి సెంటర్ భవన నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ బంగారు రమేష్ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగినది. బుధవారం స్లాబ్ నిర్మాణ పనులకు పూజలు చేసి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారు రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, వార్డు సభ్యులు గోలి నరేష్ సొన్నాయి టెంకంఅనిత గోలి శ్రీనివాస్ కానుగంటి రాజేందర్ పాల అనసూయ తాండ అర్జున్ మాజీ సర్పంచ్ మాదాసు సతీష్ ఏఎంసీ వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు, ఏఎంసీ డైరెక్టర్ ఎనగంటి రవి, డీలర్ సురేష్, పాల రాజేశం, కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం, జనగామ అన్వేష్, తాండ్ర గోవర్ధన్తదితరులుపాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు నాణ్యతతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఈ భవనం పూర్తయిన తర్వాత గ్రామంలోని పిల్లలకు మెరుగైన సేవలు అందుతాయని వారు తెలుపడం జరిగినది.

అర్హులైన పేదలకు ఆసరా పింఛన్లు మంజూరు చేయాలి

బత్తిని నరేష్ గౌడ్



వీణవంక : మెట్రో న్యూస్ : నవంబర్ :18 మండలంలో ఉన్న అర్హులైన పేదలకు ఆసరా పింఛన్లు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదని బీజేపీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ అన్నారు.
ఈ కార్యక్రమం ముఖ్య అతిథి జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ రాజు బీజేపీ మండల అధ్యక్షుడు నాయకులు ఎంపీడీవో కు వినతిపత్రం ఇచ్చారు. ఆన్‌లైన్‌లో అర్హులుగా కనిపిస్తున్నప్పటికీ పింఛన్లు అందకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. భూమి ఉందని, కుటుంబంలో డాక్టర్లు ఉన్నారని తదితర కారణాలతో పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు వస్తున్న ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.
అనర్హతకు సంబంధించిన కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని, బాధ్యులైన అధికారులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.
అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గొడుగు వినోద్ కుమార్, దాట్ల వీరాస్వామి, సందీప్ మండలం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, హరికృష్ణ, కొమురయ్య, మారం తిరుపతి రెడ్డి, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి నాగరాజు, రమణ రెడ్డి, రాజు,బ్రహ్మ రెడ్డి, రామూర్తి, అజిత్, పొన్నాల అనిల్, మధునయ్య, బుర్ర సదానందం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

నాణ్యమైన బొగ్గు సరఫరాతోనే సింగరేణి మనుగడ

మెట్రో న్యూస్ గోదావరిఖని.
వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఒప్పందం ప్రకారం నిర్దేశిత గ్రేడ్, నాణ్యమైన బొగ్గును సరఫరా చేసినప్పుడే సింగరేణి సంస్థ మనుగడ సాధ్యమవుతుందని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఉ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సింగరేణి ఆధ్వర్యంలో నవంబర్ 12 నుండి 18 వరకు నిర్వహించిన 'కోల్ క్వాలిటీ అస్యూరెన్స్ వీక్ - 2026' ముగింపు వేడుకలు బుధవారం గోదావరిఖనిలోని ఇల్లందు క్లబ్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కె. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా, ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ విశిష్ట అతిథిగా హాజరుకాగా, క్వాలిటీ మేనేజ్‌మెంట్ జీఎం ఎ. రవికుమార్ అధ్యక్షత వహించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తితో పాటు నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సీఎండీ స్థాయిలో ప్రతిరోజూ క్వాలిటీపై సమీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చేందుకు జెన్‌కో, ట్రాన్స్‌కో, సింగరేణి సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో (2026-27) బొగ్గు ఉత్పత్తిని 70 మిలియన్ టన్నులకు పైగా తీసుకెళ్లడంతో



పాటు, రామగుండం రీజియన్‌లో మరిన్ని నాణ్యమైన గనులను అందుబాటులోకి తెచ్చి, సర్ఫేస్ మైనర్లు, బ్లెండింగ్ విధానాల ద్వారా అత్యుత్తమ గ్రేడ్ బొగ్గును అందిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం కార్పొరేట్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ జీఎం ఎ. రవికుమార్ క్వాలిటీ నివేదికను సమర్పిస్తూ, నాణ్యతా ప్రమాణాలు, కొత్త కోల్ వాషరీల ఏర్పాటు, ఎన్ఏబీఎల్ గుర్తింపు పొందిన ప్రయోగశాలల పనితీరును వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీపీసీ, టీజీ జెన్‌కో, కేటీపీపీ, యాదాద్రి, కేటీపీపీఎస్, బీటీపీఎస్, మహా జెన్‌కో, నవభారత్ కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ గతంతో పోలిస్తే సింగరేణి బొగ్గు నాణ్యతలో గణనీయమైన మెరుగుదల కనిపించిందని ప్రశంసిస్తూ, రవాణా, శాంప్లింగ్ అంశాలపై పలు సూచనలు చేశారు. క్వాలిటీ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన ఆర్జీ-3 (ప్రథమ), శ్రీరాంపూర్ (ద్వితీయ), బెల్లంపల్లి (తృతీయ) ఏరియాల జీఎంలు, అధికారులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు డాక్టర్ సుజయ్ మజుందార్, జె. వెంకటరమణ, ఎస్. మధుసూదన్, కె. నాగేశ్వరరావు, ఎం. శ్రీనివాస్, ఎం. శ్రీరమేష్, కె.ఎస్.ఎన్. రాజు, ఎన్. రాధాకృష్ణ, ఎ. రాజేశ్వరరెడ్డి, ఏజెంట్లు, ప్రాజెక్టు ఆఫీసర్లు, గనుల మేనేజర్లు, క్వాలిటీ విభాగ అధికారులు, సీహెచ్‌పీ ఇంచార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో ఆలయ వైభవానికి విఘాతం

- ప్రధానాలయ గోపురం కూల్చివేతపై ఎమ్మెల్యే ఆది సమాధానం చెప్పాలి

- మాస్టర్‌ప్లాన్, డీపీఆర్, నిధుల విడుదల, పనుల పురోగతిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- బీఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు



వేములవాడ, నవంబర్ 18, (మెట్రో ఈవినింగ్స్): దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ప్రధాన ఆలయ అభివృద్ధి పనులపై బీఆర్ఎస్ నేత, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అభివృద్ధి ముసుగులో శతాబ్దాల చరిత్ర కలిగిన ఆలయ పురాతన వైభవాన్ని దెబ్బతీస్తున్నారని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై విమర్శలు గుప్పించారు. ప్రధాన ఆలయాన్ని ముట్టుకోబోమని గతంలో ప్రకటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పుడు గోపురం కూల్చివేతకు ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్‌ప్లాన్, డీపీఆర్‌ను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.గతంలో నిర్వహించిన సమావేశాల్లో ప్రధాన ఆలయాన్ని యథాతథంగా ఉంచి పరిసర ప్రాంతాల్లోనే అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారని చల్మెడ గుర్తుచేశారు. కోనరావుపేటలో జరిగిన కార్యక్రమంలోనూ ఎమ్మెల్యే ఇదే విషయాన్ని ప్రకటించారని పేర్కొన్నారు. అలాంటప్పుడు ప్రధానాలయ గోపురాన్ని ఎందుకు కూల్చివేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. రాజరాజేశ్వర స్వామి ఆలయం కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యేకు వ్యక్తిగత ఆస్తి కాదని, కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి, శతాబ్దాల చారిత్రక వారసత్వానికి ప్రతీక అని వ్యాఖ్యానించారు. ఆలయ అభివృద్ధి పేరుతో చరిత్రను, పురాతన కట్టడాల వైభవాన్ని కనుమరుగు చేయవద్దని, భక్తుల మనోభావాలను గౌరవించాలని చల్మెడ హితవు పలికారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవస్థాన అధికారులు ఇప్పటికైనా మాస్టర్‌ప్లాన్, డీపీఆర్, నిధుల వివరాలు, పనుల పురోగతి, పునఃదర్శనం తేదీపై బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ పవిత్రత, చారిత్రక వారసత్వ పరిరక్షణ విషయంలో తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలలో రజత పతకం కైవసం

ఆల్ఫోర్స్ విద్యార్థిని

కరీంనగర్, మెట్రో న్యూస్ క్రీడలు విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తాయని, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి అథ్లెటిక్స్ - పరుగు పందెం పోటీలకు ఎంపికైన సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించడమే కాకుండా నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులచే నిత్యం శిక్షణ ఇప్పిస్తూ పోటీలలో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. విద్యార్థులకు క్రీడలు అన్ని విధాలుగా లాభాలు చేకూర్చడమే కాకుండా వారిని వివిధ కార్యకలాపాలను చేపట్టడానికి హుషారుగా నిలుపుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో హన్మకొండలోని జెఎన్ స్టేడియంలో 70వ ూ+ఖీ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పరుగు పందెంలో అండర్ -14 విభాగంలో 7వ క్లాస్ విద్యార్థిని రజత పతకం కైవసం చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడలు విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తాయని మరియు ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి చాలా ఉపకరిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత లిడాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ ద నెక్స్ట్ లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థిని జాతీయస్థాయి అథ్లెటిక్స్ - పరుగు పందెం పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించడమే కాకుండా నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులచే నిత్యం శిక్షణ ఇప్పిస్తూ పోటీలలో విజయం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వారు చెప్పారు. విద్యార్థులకు క్రీడలు అన్ని విధాలుగా లాభాలు చేకూర్చడమే కాకుండా వారిని వివిధ కార్యకలాపాలను చేపట్టడానికి హుషారుగా నిలుపుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో హన్మకొండలోని జెఎన్ స్టేడియంలో 70వ ూ+ఖీ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పరుగు పందెంలో అండర్ -14 విభాగంలో7వ ఎశ్రీఖం,చీూ=ఙుచీ రజత పతకం కైవసం చేసుకోవడమే కాకుండా జాతీయ స్థాయి పోటీలకు సైతం ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమని వారు చెప్పారు. (జాతీయస్థాయి పోటీల తేదీ మరియు వేదిక ఇంకా ఖరారు కావాల్సి ఉంది) లివింపికైన విద్యార్థినికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి జాతీయస్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ చాటాలని మరియు విజయాన్ని కైవసం చేసుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



చందుర్తి మండలంలోని లింగంపేట మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ... పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి సందర్భంగా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి స్నేహితులకు పాఠాలు బోధించడం మరియు విద్యార్థులు సాంప్రదాయమైన పంచ, దోతులతో పాఠశాలలకు రావడం జరిగింది. తోటి విద్యార్థులు తరగతి గదిలో క్రమశిక్షణ ఉండే విధంగా బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయుల బాధ్యతలు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం తో పాటు విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్, నైపుణ్యాలను పెంపొందించుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ప్రతి ఒక్కరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగుల రేణుక, కాముటం స్వప్న, ఇందూరి సౌమ్య, మెంగళి కవిత, మునీర విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో పెన్షన్ల కోసం అర్హుల ఆందోళన

12 మందికి అందని ప్రొసీడింగ్స్

న్యాయం జరగకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం

10 వార్డు కౌన్సిలర్ బోల్గం వైష్ణవి నాగరాజ్ గౌడ్

మెట్రో న్యూస్,రాజన్న సిరిసిల్ల : జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు (చిన్న బోనాల, భూపతి నగర్, ముష్టిపల్లి) ప్రాంతంలో అర్హులైన పెన్షన్ దారులకు అన్యాయం జరిగిందంటూ స్థానిక ప్రజలు మరియు ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు10వ వార్డు నుంచి వికలాంగులు, వితంతువులు, నేతన్నలు మరియు గీత కార్మికులు తదితరులు మొత్తం 39 మంది పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వీరందరూ అర్హులని నివేదిక పంపినప్పటికీ, చివరికి కేవలం 27 మందికి మాత్రమే ప్రొసీడింగ్స్ అందాయి.



మిగిలిన 12 మందికి ప్రొసీడింగ్స్ రాకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురైన బాధితులు, పదవ వార్డు కౌన్సిలర్ బోల్గం వైష్ణవి నాగరాజు గౌడ్ ను ఆశ్రయించి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తిండికి కూడా కష్టంగా ఉన్న నిరుపేదలకు, వికలాంగులకు, భర్తలు కోల్పోయిన వితంతువులకు రావాల్సిన పెన్షన్లు నిలిచిపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారుఈ విషయమై కౌన్సిలర్ బోల్గం వైష్ణవినాగరాజు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి ప్రశ్నించగా, తాము అర్హులందరి జాబితాను పంపామని, కలెక్టరేట్ స్థాయిలో కోత పడిందో లేక ఏంజరిగిందో తమకు పూర్తి వివరాలు తెలియవని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. దీనికి నిరసనగా, తమ వార్డులోని 12 మంది అర్హులకు కూడా న్యాయం జరిగే వరకు ఎవరికీ ప్రొసీడింగ్స్ తీసుకునేది లేదని స్పష్టం చేస్తూ 10వ వార్డు ప్రజలు ఆ కార్యక్రమాన్ని బహిష్కరించారు.
అర్హులైన మిగిలిన 12 మందికి వెంటనే పెన్షన్ ప్రొసీడింగ్స్ మంజూరు చేయాలని, లేనిపక్షంలో బాధితులను కలుపుకొని కలెక్టరేట్ ముట్టడితో పాటు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కౌన్సిలర్ బోల్గం నాగరాజు ప్రభుత్వానికి మరియు అధికారులకు హెచ్చరిక జారీ చేశారు.

శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ మేరమ్మయాడి గుడి నిర్మాణానికి భూమి పూజ



జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (మెట్రో న్యూస్) : జగిత్యాల జిల్లా కేంద్రంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, మేరమ్మయాడి ఆలయ నిర్మాణానికి వేదమంత్రాల నడుమ ఘనంగా భూమిపూజ (శంకుస్థాపన) నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు బుక్యా నంద్ నాయక్, బోడవెంకటేష్ నాయక్ (అడ్వకేట్), మాలోతు లచ్చ్యా నాయక్, గుగ్లావత్ మధు, గుగ్లావత్ దేవేందర్ తదితరులతో పాటు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యల పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియకు పకడ్బంది ఏర్పాట్లు







-నేటి (ఈ నెల 19) నుండి ప్రత్యేక శిబిరాల్లో వివరాల నమోదు

-ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దు

-అర్హత కలిగిన అన్ని కుటుంబాలకు పథకం వర్తించేలా చర్యలు

-ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, నవంబర్ 18 (మెట్రోన్యూస్)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియ ఈ నెల 19వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సాయంత్రం మాక్లూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నమోదు కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, కంప్యూటర్, ఆన్‌లైన్ సదుపాయాలు, అందుబాటులో ఉన్న సిబ్బంది తదితర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. బీమా పథకం నమోదు ప్రక్రియకు సంబంధించి ఆపరేటర్‌ను పలు ప్రశ్నలు అడిగి, వివరాల నమోదు విధానం, అవసరమైన పత్రాలు, ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానం తదితర అంశాలపై సన్నద్ధతను తెలుసుకున్నారు.

నమోదు ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలు జరగకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, నమోదు చేసిన వివరాలను సరిచూసుకున్న తర్వాతే ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానిక మీడియా ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీమ్‌గల్ మున్సిపల్ కార్యాలయాలు, జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక నమోదు శిబిరాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. వీటిని క్రమంగా అన్ని గ్రామ పంచాయతీలు, వార్డులకు విస్తరింపజేస్తామని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, జిల్లాలో అర్హత కలిగిన అన్ని కుటుంబాలకు ఈ పథకం వర్తించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆహార భద్రత కార్డు కలిగి ఉన్న వారు జిల్లాలో ఎక్కడి నుంచైనా తమ వివరాలను నమోదు చేసుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ తెలిపారు. అయితే బీమా చేయించుకునే వ్యక్తి మాత్రం నమోదు శిబిరానికి భౌతికంగా హాజరై సంతకం చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.నామినీలు నమోదు కేంద్రానికి వ్యక్తిగతంగా హాజరు కావాల్సిన అవసరం లేదని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే వెసులుబాటు కూడా ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. నామినీల పేర్లు కూడా సంబంధిత ఆహార భద్రత కార్డులో నమోదై ఉండాలని సూచించారు.ఆహార భద్రత కార్డు లేని వారు తమ ఆధార్ కార్డును వెంట తీసుకుని నమోదు శిబిరానికి రావాలని కలెక్టర్ సూచించారు.

ప్రతి నాలుగు శిబిరాలకు ఒక సూపర్వైజర్

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నమోదు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతి నాలుగు నమోదు శిబిరాలకు ఒక సూపర్వైజర్‌ను నియమించామని, వీరితో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లు, ఇతర సంబంధిత అధికారులు కూడా నిరంతరం పర్యవేక్షణ చేస్తూ సమన్వయంతో పనిచేస్తారని వెల్లడించారు.నమోదు ప్రక్రియలో ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించడంతో పాటు, వివరాల నమోదులో తప్పిదాలు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి, ఇంచార్జి డీపీఓ నాగరాజు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ అశోక్ తదితరులు ఉన్నారు.

అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యనారాయణ



శంకరపట్నం మెట్రో న్యూస్ నవంబర్ 18: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి విద్యార్థులకు అల్పాహారం వడ్డించారు.
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం వేళ రుచికరమైన, నాణ్యమైన, పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. దీనివల్ల విద్యార్థులకు పోషకాహారం అందడంతో పాటు వారి ఆరోగ్యం మెరుగుపడుతుందని, పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. మిల్లెట్, రాగిజావ, పాలు వల్ల రక్తహీనత, బలహీనత తగ్గుతుందన్నారు. పాఠశాల పనిదినాల్లో ప్రతిరోజూ ఉదయం ఎనిమిదిన్నర గంటలకే విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఖాళీ కడుపుతో పాఠశాలలకు వచ్చే విద్యార్థులు ఎంతో మంది ఉంటారని, అలాంటి పేద పిల్లలకు అల్పాహార పథకం వరంలాంటిదన్నారు. అంతేకాకుండా పిల్లల కోసం ఇళ్లల్లో టిఫిన్ చేసే శ్రమ తగ్గడమే కాకుండా ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. అలాగే విద్యార్థులు కూడా చదువులపై దృష్టి పెట్టి ఉన్నతులుగా ఎదగాలన్నారు.విద్యార్థుల సంక్షేమం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ వారికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అనిల్ ప్రకాశ్, ఎంపిడీవో అనిత, తహసీల్దార్ సురేఖ, పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, తాడికల్, గద్దపాక, మెట్‌పల్లి సొసైటీ చైర్మన్లు గోపగోని బస్వయ్య గౌడ్, గాజుల మహేష్, కీసర సంపత్, ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, చింతి రెడ్డి పద్మ, బండారి తిరుపతి, గట్టు తిరుపతి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, ఊకంటి మధుకర్ , కవ్వ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

ప్రభుత్వం, దళారులు కలసి రైతులను దోచుకుంటున్నారు

రైతు ప్రభుత్వం పేరుతో రైతు నడ్డి విడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్



మెట్రో న్యూస్ రామడుగు ...భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం లో బారి నిరసన కార్యక్రమం నిర్వహించి,తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు
.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం ఐకెపి సెంటర్లలో,ఫ్యాక్స్ లో, కల్లాల దగ్గర పోసి నెల రోజులు గడుస్తున్న ధాన్యాన్ని కొనుగులు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయక దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్నారని ఆవేదన చెందుతున్నారని అన్నారు.దళారులు,అధికారులు,ఎమ్మెల్యే అందరూ కలసి రైతులను తక్కువ ధరకు మద్దతు ధర రాకుండా రైతులను ఆర్థికంగా నష్టపోయేలా చేస్తున్నారని ఆరోపించారు.సన్నలకు 500 బోనస్ లు ఇవ్వాలని వడ్ల కొనుగోలులను ప్రారంభించడం లేదని,ప్రభుత్వానికి రైతులకు బోనస్ ఇవ్వలేకనే తూకం మొదలుపెట్టడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతులతో కల్సి కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్, బండ తిరుపతి రెడ్డి,మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మామిడిపెల్లి చైతన్య,మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్,బారి ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు

రీ సర్వే పనులను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ

క్షేత్రస్థాయిలో భూముల రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (మెట్రో న్యూస్) : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పోతారం, బీర్ పూర్ మండలం లోని సిరిపురం రాయికల్ మండలం ఆలూర్, వీరాపూర్ గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న రీ సర్వే పనుల పురోగతిని, సర్వే నిర్వహిస్తున్న విధానాన్ని, భూ రికార్డుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే ప్రక్రియను చేపట్టాలని, భూముల హద్దులు, విస్తీర్ణం తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. సర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రీ సర్వే ద్వారా భూ రికార్డుల్లో ఖచ్చితత్వం ఉండేలా చూడాలని, నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జ సూచించారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్, బీర్ పూర్, రాయికల్ మండల తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీల నిర్వహణ

-సందర్శించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, నవంబర్ 18 (మెట్రోన్యూస్)ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతపై విస్తృత స్థాయిలో అవగాహన పెంపొందించేందుకు వీలుగా ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ కాంపిటీషన్స్--2026లో భాగంగా జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలను బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన 120 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి కాన్ఫరెన్స్ హాల్ ను సందర్శించి పోటీల నిర్వహణ తీరును పరిశీలించారు.విద్యార్థుల్లో ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య వ్యవస్థ, ఓటు హక్కు, ఎన్నికల ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడంతో పాటు, బాధ్యతాయుతమైన ఓటర్లుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ కాంపిటీషన్స్--2026ను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. పోటీలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సంబంధిత అధికారులు ఉన్నారు.

అర్హులైన పేదలకు ఆసరా పింఛన్లు మంజూరు చేయాలి

బత్తిని నరేష్ గౌడ్



వీణవంక : మెట్రో న్యూస్ : నవంబర్ :18 మండలంలో ఉన్న అర్హులైన పేదలకు ఆసరా పింఛన్లు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదని బీజేపీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిథి జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ రాజు బీజేపీ మండల అధ్యక్షుడు నాయకులు ఎంపీడీవో కు వినతిపత్రం ఇచ్చారు. ఆన్‌లైన్‌లో అర్హులుగా కనిపిస్తున్నప్పటికీ పింఛన్లు అందకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. భూమి ఉందని, కుటుంబంలో డాక్టర్లు ఉన్నారని తదితర కారణాలతో పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు వస్తున్న ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.అనర్హతకు సంబంధించిన కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని, బాధ్యులైన అధికారులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గొడుగు వినోద్ కుమార్, దాట్ల వీరాస్వామి, సందీప్ మండలం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, హరికృష్ణ, కొమురయ్య, మారం తిరుపతి రెడ్డి, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి నాగరాజు, రమణ రెడ్డి, రాజు,బ్రహ్మ రెడ్డి, రామూర్తి, అజిత్, పొన్నాల అనిల్, మధునయ్య, బుర్ర సదానందం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి



పెగడపల్లి, నవంబర్ 18 (మెట్రో న్యూస్) : సీఎం సహాయనిధి ద్వారా ప్రభుత్వం అందించే లబ్ధిని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి అన్నారు. మండలంలోని బతికేపల్లి శాలపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంజూరు అయిన సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా తిరుపతి మాట్లాడుతూ పేదలు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స కోసం అయిన ఖర్చులో ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా కొంత మేర మంజూరు చేస్తుందని పేదల వైద్యానికి ఇది ఎంతగానో మేలు చేస్తుందని అర్హులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెక్కులు పంపిణీ చేసిన వారిలో ఆయా గ్రామాల సర్పంచులు ముంజ మహేశ్వరి మధుకర్ గౌడ్, కాపరవేణి చామంతి నవీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయ్ భాస్కర్,బాలుసాని శ్రీనివాస్ గౌడ్, మన్నె గంగ రాజం, అడపా తిరుపతి, ఉప సర్పంచ్ నారాయణ, పంచాయతీ కార్యదర్శులు నిఖిల్ రెడ్డి, శ్రీ వాణి, వార్డు సభ్యులు వెంకట రమణ, నాయకులు కృష్ణ హరి, సంధి మల్లారెడ్డి, లచ్చ గౌడ్ తదితరులు ఉన్నారు.

హాస్టల్ వాచ్‌మెన్ పై విద్యార్థుల దాడి!

జగిత్యాల జిల్లా/కోరుట్ల, నవంబర్ 18 (మెట్రో న్యూస్) : హాస్టల్ వాచ్‌మెన్ పై విద్యార్థుల దాడి చేశారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో ఉన్న తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాలలో నవంబర్ 16న సోమవారం రాత్రి ఘటన చోటుచేసుకుంది. అదే పాఠశాలలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న గోడిపెల్లి తిరుమల (42) పై పాఠశాలలో చదువుతున్న కొంతమంది విద్యార్థులు దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో వాచ్‌మెన్ తిరుమలకు గాయాలయ్యాయి. ఘటనపై స్థానిక హాస్టల్ ప్రిన్సిపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే స్పందించి, ఘటనకు గల కారణాలను పరిశీలించి బాధితుడికి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దాడికి సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ప్రస్తుతం బాధితుడు తనకు న్యాయం జరగాలని సంబంధిత అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్నారు.

కె టి ఆర్ మెప్పు కోసమే

మా సర్పంచ్ లను తప్పుదోవ పట్టించారు

అనుకోకుండా వెళ్ళాం ఇలా జరుగతది అనుకోలేదు

మేము బీజేపీ లోనే ఉన్నాం పల్సి,

మాలెగాం సర్పంచ్ లు

ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సమక్షంలో బిజెపి

కందువా కప్పుకున్న సర్పంచ్ లు



మెట్రో న్యూస్ నిర్మల్ ప్రతినిధి:-

కేటీఆర్ మెప్పుకోసం కొందరు బీఆర్ఎస్ నాయకులు మమ్మల్ని తప్పుదోవ పట్టించారని మాలేగాం సర్పంచ్ ఆనంద్, పల్సి సర్పంచ్ సత్యవ్వ రాములు అన్నారు. బుధవారం బైంసాలోని ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఎమ్మెల్యే పవార్ రామారావ్ సమక్షంలో తాము బిజెపిలో ఉన్నామని తెలియజేస్తూ బిజెపి కందువా కప్పుకొని వారు మాట్లాడారు. ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, బిజెపి నాయకుల కృషివల్లే తాము సర్పంచ్ లు గెలిచామన్నారు. నిన్న జరిగిన సంఘటన అనుకోకుండా జరిగిన సంఘటన మాత్రమేనని చెప్పారు. తన భర్త రాములుకు మాయ మాటలు చెప్పి తీసుకెళ్లారని పల్సి సర్పంచ్ సత్యవ్వ తెలియజేశారు. పల్సి గ్రామ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు ఇచ్చారని, ఎల్లవేళలా ఆయన వెంటే ఉంటామన్నారు. ఇలాంటి డ్రామాలు చేయడం సరికాదన్నారు. బీజేపీఎం రాష్ట్ర మీడియా కో కన్వీనర్ కొండ సాయి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ బి ఆర్ఎస్ నాయకులు చిన్నపిల్లల చేష్టల్లా రాజకీయాలు చేస్తున్నారన్నారు. సర్పంచ్ లకు మాయ మాటలు చెప్పి ఇలా తీసుకెళ్లడం మంచి పద్ధతి కాదని, ఇకనైనా ఇలాంటి రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ప్రజాక్షేత్రంలో గెలిచి అధిష్టానం వద్ద మెప్పు పొందాలే గాని ఇలాంటి చిల్లర చేష్టలు చేయవద్దని, మరోసారి ఇలాంటి రాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

సింగరేణి బడులకు ఆధునిక హంగులు!







విద్యార్థులకు త్వరలో బస్సులు.. డిజిటల్ బోర్డులు,

కంప్యూటర్లు ఏర్పాటు చేస్తాం: రాజేంద్రప్రసాద్





మెట్రో న్యూస్, రామకృష్ణాపూర్/ మందమర్రి: నవంబర్ 18/ 2026.

సింగరేణి పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుతో పాటు ఆధునిక మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి, జనరల్ మేనేజర్ (ఎడ్యుకేషన్-కార్పొరేట్) రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంతో పాటు సింగరేణి ఉన్నత పాఠశాలను ఆయన తొలిసారిగా సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సన్మానించారు.

విద్యార్థులకు విలువైన సూచనలు

పాఠశాలను సందర్శించిన రాజేంద్రప్రసాద్ పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలని, భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.

భాషా నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ

అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో భాషా నైపుణ్యాలను పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో అభివృద్ధి చేయాలని సూచించారు. గణితంపై విద్యార్థులకు ఆసక్తి, సామర్థ్యం పెంపొందించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి అంశాన్ని పట్టుదలతో నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు.

త్వరలో బస్సుల ఏర్పాటు

పాఠశాల అభివృద్ధిలో భాగంగా విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం బస్సులు ఇప్పటికే వచ్చాయని, త్వరలోనే వాటిని అందుబాటులోకి తీసుకువస్తామని రాజేంద్రప్రసాద్ తెలిపారు. పాఠశాలలో డిజిటల్ బోర్డులు, ఆధునిక కంప్యూటర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అశోక్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు జనరల్ మేనేజర్ కార్యాలయం ద్వారా, కరస్పాండెంట్‌గా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమంలో పూర్తి సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంకు ప్రత్యేక అధికారి జి.ఎల్. ప్రసాద్, ఏజీఎం (ఆర్థిక, ఖాతాలు) ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, డీజీఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్, కేకే ఓసీ ప్రాజెక్టు అధికారి రాంబాబు, డీజీఎం (ఐడీ) కిరణ్ కుమార్, కొనుగోలు అధికారి బాబు, సీనియర్ పర్సనల్ అధికారులు, సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె. పురుషోత్తం, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్, బ్యూరో మెట్రో న్యూస్ నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి జీవితాలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేయూత పింఛన్లను అందిస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నగరపాలక సంస్థ 7, 8వ డివిజన్ల పరిధిలోని సదాశివపల్లి, అల్గునూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలను అన్ని విధాలుగా ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ద్వారా రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని తెలిపారు.ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ వారి సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేస్తోందన్నారు. గురువారం సిద్ధిపేటలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా అందించే రూ.5 లక్షల జీవిత బీమా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, 8వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి మల్లేశం గౌడ్, 7వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది చిన్న అశోక్ రెడ్డి, పోరండ్ల పీఏసీఎస్ చైర్మన్ గోపు తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు ఆకుల ఉదయ్, గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కంది లక్ష్మీనారాయణ రెడ్డి, ఏనుగు చుక్కారెడ్డి,తొర్తి అరవింద్, బుర్ర శ్రీకాంత్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానించి... అవమానిస్తారా..?

దోమలకుంట గ్రామ సర్పంచ్

బండారి మణెవ్వ ఆవేదన



పెగడపల్లి, నవంబర్ 18 (మెట్రో న్యూస్) : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లోని దోమలకుంట గ్రామ సర్పంచ్ బండారి మణెవ్వ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పెగడపల్లి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ, చైర్మన్ వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి గ్రామ సర్పంచ్ ను ఆహ్వానించి, సర్పంచ్ రాకముందే తొందరపడి ప్రోటోకాల్ ను పాటించకుండా ప్రారంభించి తనను అవమానపరిచారని, నేను బీసీ మహిళను కాబట్టే వారు ఇరువురు తనను ఉద్దేశపూర్వకంగా అవమానపరిచారని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరుతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, పెగడపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కడారి తిరుపతి, పెగడపల్లి మాజీ సర్పంచ్ ఓరుగల శ్రీనివాస్, నంచర్ల గ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

లిప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

అపరిశుభ్రతపై ఎమ్మెల్యే ఆగ్రహం



శంకరపట్నం మెట్రో న్యూస్ నవంబర్ 18: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రతతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు.

శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో అపరిశుభ్రతను గమనించిన ఆయన బాధ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలోనే పరిశుభ్రత పాటించకపోతే ఎలా అని ప్రశ్నించారు. శుచి, శుభ్రత పాటించడం ద్వారా సగం రోగాలను దూరం చేసుకోవచ్చని, ఆసుపత్రి లోపలే కాకుండా పరిసరాల పరిశుభ్రతపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిబ్బందికి సూచించారు.అనంతరం ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది హాజరు వివరాలు, విధులకు హాజరయ్యే సమయాలు, రోజువారీ విధులు, ప్రతిరోజూ ఎంతమంది రోగులు వైద్య సేవలు పొందుతున్నారు, ఏయే ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది విధుల్లో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులను కూడా ఎమ్మెల్యే పలకరించి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ లోమాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కన్నాపూర్ లో ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



శంకరపట్నం మెట్రో న్యూస్ నవంబర్18: శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో బుధవారం ఘనంగా ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన ఐదో వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మురళీకృష్ణమాచార్యులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు జరిపారు. బొడ్రాయికి జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈవార్షికోత్సవ వేడుకల్లో సర్పంచ్ నూనె రమ శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుడిసెలు లేని తెలంగాణ నిర్మించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం ఎమ్మెల్యే కవ్వంపల్లి

శంకరపట్నం మెట్రో న్యూస్ నవంబర్ 18 : గుడిసెలు లేని తెలంగాణ నిర్మించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రకటించారని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు కల్పించాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలం లోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 600 చేయూత పెన్షన్లు , 200 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. . ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ గీత, ఎంపీడీవో అనిత, తహసిల్దార్ సురేఖ, ఎంపీ ఓ ప్రభాకర్, సొసైటీ చైర్మన్ లు గోపగోని బసవయ్య, గాజుల మహేష్, కీసర సంపత్, ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు గోదారి రాజేంద్రప్రసాద్, ఊకంటి మాధవి మధుకర్, చింతి రెడ్డి పద్మ , చంద్రశేఖర్ రెడ్డి, శ్రీలత రమేష్, చింతల లావణ్య శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, కవ్వ పద్మ, ఉప్పుగల్ల మల్లారెడ్డి , బండారి తిరుపతి , గట్టు తిరుపతి గౌడ్ , తాటికొండ సదానంద చారి, రామ్మోహన్ రెడ్డి, రెడ్డి పవన్ కుమార్, గొట్టే మధు , షారుఖ్ ,అజయ్, ఆడితం కుమార్, నూనె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.